# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 217 గురువారం 16- 04 - 2026 పేజిలు : 4 వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



ముఖ్య ప్రకటనలు


మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.

ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349


# సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష...

## అధికారులకు సీఎం కీలక ఆదేశాలు



**అమరావతి, ఏప్రిల్ 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై అధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు (బుధవారం) సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలవరం, వెలిగొండ, హంద్రీనీవా సుజల స్రవంతి, పోలవరం - నలమల్ల సాగర్ లింక్, చింతలపూడి ఎత్తిపోతల, వరికపూడిశెల, ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పనులను సీఎం సమీక్షించారు. రాష్ట్రంలో భూగర్భజలాల పెంపు, జలధార, జల హారతి కార్యక్రమాల గురించి ఈ సమీక్షలో అధికారులతో చర్చించారు. మార్చిలోగా ఆ పనులు పూర్తి చేయాలి..

ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్ 1, 2 పనులను వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ట్విన్ టన్నెల్స్ లైనింగ్ పనులు 77 , అప్రోచ్ చానల్ ఎర్త్ వర్క్ పనులు 98 శాతం, హెడ్ రెగ్యులేటర్ కాంక్రీట్ పనులు 71 శాతం, ఇరిగేషన్ టన్నెల్ లైనింగ్ 76 శాతం పూర్తి అయినట్లు అధికారులు తెలిపారు. కేవిఎల్ బండ్ ఎర్త్ వర్క్, ఎంబార్క్‌మెంట్ పనులు ఈ ఏడాది జూన్ కల్లా పూర్తి చేస్తామని అధికారులు వివరించారు. ఆర్ అండ్ ఆర్‌కి సంబంధించి 49 కాలనీలు ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి, మరో 20 కాలనీలు 2027 ఏప్రిల్ కల్లా పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. మొదటి దశలో మొత్తం 38,060 నిర్వాసిత కుటుంబాలకు, ఇప్పటివరకు 16,763 కుటుంబాలను తరలించినట్లు చెప్పుకొచ్చారు. వెలిగొండ పనులు జూన్ నాటికి పూర్తి చేయాలి..

ఈ ఏడాది ఆగస్ట్ నాటికి 8,518 కుటుంబాలు, 2027 ఏప్రిల్‌కు 12,779 కుటుంబాలు తరలించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఇప్పటివరకు పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.27,089 కోట్లు వ్యయం అయినట్లు వెల్లడించారు. మరో రూ.5,108 కోట్లతో సివిల్, ఆర్ అండ్ ఆర్ పనులు పూర్తి చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. వెలిగొండ స్టేజ్-1కు సంబంధించి హెడ్ రెగ్యులేటర్ కాంక్రీట్ పనులు 74 శాతం, టన్నెల్ 2 బెంచింగ్ 94 శాతం, లైనింగ్ 66 శాతం, ఫీడర్ కెనాల్ రిటైనింగ్ వాల్ కాంక్రీట్ 84 శాతం, లైనింగ్ 8 శాతం పూర్తి అయ్యాయని తెలిపారు. పురోగతిలో తీగలేరు కెనాల్ హెడ్ రెగ్యులేటర్ గేట్లు, ఈస్ట్రన్ మెయిన్ కెనాల్ హెడ్ రెగ్యులేటర్, డైవర్షన్ రోడ్ పనులు చేస్తున్నట్లు వెల్లడించారు. మొత్తం వెలిగొండ పనులు జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, దీనికి రూ.2,042 కోట్లు వ్యయం కానుందని అంచనా వేశామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

ఇరాన్‌కు చైనా ఆయుధాలు ఇవ్వడం లేదు:

## డొనాల్డ్ ట్రంప్



ఇరాన్‌కు తాము ఆయుధాలు పంపడం లేదని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ స్పష్టం చేసినట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం వెల్లడించారు. ఇరాన్‌కు చైనా ఆయుధాలు సరఫరా చేస్తోందన్న వార్తలు కొద్ది రోజులుగా వెలువడుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ లేఖ రాశారు. దానికి జిన్‌పింగ్ జవాబిచ్చినట్టు ఫాక్స్ న్యూస్ ఇంటర్వ్యూలో ట్రంప్ తెలిపారు'ఇరాన్‌కు ఆయుధాలు సరఫరా చేయవద్దని కోరుతూ నేను జిన్‌పింగ్‌కు ఒక లేఖ రాశాను. చైనా ఆ పని చేయడం లేదని చెబుతూ జిన్‌పింగ్ నాకు జవాబిచ్చారు' అని ట్రంప్ అన్నారు.

2లో

## నమ్మకాన్ని నిలబెట్టుకుంటా



**అమరావతి, ఏప్రిల్ 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తెలుగు దేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తనను ఎంపిక చేయటాన్ని అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి నారా లోకేశ్ అన్నారు. పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కష్టపడతానని, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. బుధవారం చంద్రగిరి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో లోకేశ్ పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎంపికైన యువనేత లోకేశ్ తొలిసారిగా తమ ప్రాంతానికి రావడంతో చంద్రగిరి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పూలమాలలతో ఆయనను ముంచెత్తారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. 'ప్రత్యర్థులు బెదిరించినా భయపడకుండా తొడగొట్టి ఎన్నికల బరిలో నిలబడిన అంజిరెడ్డి తాత.. ప్రాణం పోతున్నా ప్రత్యర్థి పేరు తన నోట పలకని తోట చంద్రయ్య.. రక్తమోడుతున్నా పోలింగ్ బూతులో కూర్చున్న మంజులారెడ్డి నాకు స్ఫూర్తి. మీ అందరి త్యాగాల వల్లే 94 శాతం సీట్లతో ఈ రోజు మేమంతా ఇక్కడ కూర్చున్నాం. ప్రజలు, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి, ఇబ్బంది పెట్టిన వారిపై చర్యలుంటాయని పాదయాత్రలో చెప్పా.. అదే ఇప్పుడు చేస్తున్నాం. మేం వారి మాదిరిగా రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేయడం లేదు'..

'అభంశుభం తెలియని అమర్నాథ్ గౌడ్, అబ్దుల్ సలాం, తోట చంద్రయ్య వంటి వారిని నిర్దాక్షిణ్యంగా పొట్టనబెట్టుకున్నారు. దోషులపై చట్టపరిధిలో చర్యలు తీసుకుంటున్నాం. మూడు రోజుల క్రితం దేవాలయానికి అడ్డుగా ఉన్న కారు తీయమని చెప్పినందుకు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మనుషులు భక్తులపై దాడిచేశారు. భక్తులపై దాడిచేస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. అటువంటి దుశ్చర్యకు పాల్పడేవారిని వదిలిపెట్టే ప్రసక్తిలేదు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తన రాజకీయ జీవితాన్ని చంద్రగిరి నుంచే ప్రారంభించారు' అని అన్నారు.

2లో




## కుమ్మరవాండ్లపల్లి గ్యాస్ పేలుడు ఘటనపై మంత్రి సవిత దిగ్భ్రాంతి


**ఏప్రిల్ 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** సత్యసాయి జిల్లా: కుమ్మరవాండ్లపల్లిలో గ్యాస్ పేలుడు ఘటనపై ఏపీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆవేదన కలిగించిందని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీశ్ కుమార్‌కు ఆదేశాలు జారీ చేశారు.ఘటనపై వెంటనే సమగ్ర దర్యాప్తు నిర్వహించి పూర్తి నివేదిక సమర్పించాలని అధికారులకు మంత్రి సవిత హుకుం జారీ చేశారు. ఈ ఘటన వెనుక ఏవైనా అసాంఘిక శక్తుల ప్రమేయం ఉన్నట్లయితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. గాయపడిన వారికి ఉత్తమ చికిత్స అందిస్తామని, బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు.

అలాగే ఆస్తి నష్టంపైనా పూర్తి వివరాలు సేకరిస్తామని తెలిపారు మంత్రి సవిత. ఇళ్లలో పేలుడు పదార్థాలను నిల్వ చేయడం అత్యంత ప్రమాదకరమని, అది చట్టరీత్యా నేరమని ఆమె హెచ్చరించారు. అయితే, డిటోనేటర్లు, అమ్మోనియం సల్ఫేట్ వల్లే ప్రమాదం జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. వెంకన్న, సంపత్ కుటుంబం డిటోనేటర్ల సహాయంతో కొండల్లో రాళ్లను పగలకొట్టి అమ్ముకుంటున్నారు. వీటిని ఇంట్లో పెట్టడంతో ప్రమాదం జరిగి ఐదుగురు మృతిచెందారు.

## మహారాష్ట్రలో ఘోరం..

### 180 మంది బాలికలపై అఘాయిత్యం.. నిందితుడి అరెస్ట్





2లో

## విషాదం..

### గ్యాస్ సిలిండర్లు పేలి నలుగురి మృతి



2లో

జగన్ పాదం పడితే సముద్రం కూడా

## విషపూరితం



**అమరావతి, ఏప్రిల్ 15 క్రైమ్ కౌంటర్ న్యూస్):** మత్స్యకారుల విశ్వాసం కోల్పోయిన మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి జువ్వల దిన్నెలో అడుగుపెట్టే హక్కు లేదని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అసంపూర్తి హార్బర్‌ను ఎన్నికల కోసం వర్చువల్‌గా ప్రారంభించిన జగన్ ఓ మోసకారి అంటూ విమర్శించారు. విద్యుత్, నీరు, గోదాములు లేకుండా హార్బర్‌ను జాతికి ఎలా అంకితం చేస్తారని ప్రశ్నించారు. ఎన్నికల ముందు హడావుడిగా ప్రాజెక్ట్‌లు ప్రకటించి.. వైసీపీ రాజకీయ లాభం చూసుకుందని మండిపడ్డారు.

2లో

# నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా: మంత్రి లోకేశ్

లోకేశ్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'యువగళం పాదయాత్రలో చంద్రగిరి నాకు టర్నింగ్ పాయింట్. ఈ రోజు ఇక్కడే నా రాజకీయ పదోన్నతికి సంబంధించిన శుభవార్త విన్నాను. అందుకే చంద్రగిరి మాకు అచ్చివచ్చిన నియోజకవర్గం. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత. ఇటీవల పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున సీఎం చంద్రబాబు పక్కన సామాన్య కార్యకర్తలు కూర్చున్నారు. కార్యకర్తల కోసం సుమారు రూ.150 కోట్ల బీమా సొమ్ము వెచ్చించాం. గత ప్రభుత్వంలో కేడర్‌పై పెట్టిన తప్పుడు కేసులన్నీ ఎత్తేస్తాం. గతంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు చాలా వరకు క్లియర్ చేశాం. మిగిలినవి కూడా త్వరలో విడుదల చేస్తాం. కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసే బాధ్యత మేం తీసుకుంటాం. కోటిమంది సభ్యులు గల అతిపెద్ద కుటుంబం తెలుగుదేశం'..

'ఇంత పెద్ద కుటుంబంలో చిన్నచిన్న సమస్యలు సహజం. నమ్మిన సిద్ధాంతం కోసం కేడర్ కలసికట్టుగా కష్టపడి పనిచేయాలి. అలిగి ఇంట్లో పడుకుంటే నష్టపోయేది మనమే. అధునాతన టెక్నాలజీతో ప్రతి కార్యకర్త చేసే పనిని ట్రాక్ చేస్తున్నాం. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను 'మై టీడీపీ యాప్' ద్వారా గుర్తించి, సముచిత స్థానం కల్పిస్తాం. చంద్రగిరి చెవిలో పువ్వుగా పేరొందిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని జగనే నమ్మడం లేదు. ఆయన చేతివాటం జగన్‌కు అర్థమైంది. మద్యంలో 600 కోట్లు కొట్టేశాడు. దేవుడి లడ్డూలు, వస్త్రాలను సైతం అమ్ముకున్నాడు. అటువంటి అవినీతిపరుడి నుంచి చంద్రగిరి ప్రజలకు విముక్తి లభించింది. ఎమ్మెల్యే పులివర్తి నాని నియోజకవర్గంలో పనుల కోసం మా వెంట పడుతుంటారు. గత 22 నెలల్లో నియోజకవర్గంలో రూ.900 కోట్లతో పనులకు శ్రీకారం చుట్టారు. చంద్రగిరికి పరిశ్రమలు తెచ్చే బాధ్యత నాది. చిన్నచిన్న సమస్యలను పక్కనబెట్టి టీడీపీ, జనసేన, బీజేపీ కేడర్ కలసికట్టుగా ప్రత్యర్థులపై పోరాడాలి' అని అన్నారు.

## జగన్ పాదం పడితే సముద్రం కూడా విషపూరితం:

వెలుగొండ, హంద్రీ-నీవా లాగే జువ్వలదిన్నె హార్బర్ కూడా కేవలం వర్చువల్ ప్రారంభం మాత్రమే అని మంత్రి తెలిపారు. మత్స్యకార యువత ఉపాధిని దెబ్బతీసేందుకు జగన్ కుట్రలు పన్నుతున్నారని మంత్రి ఆరోపించారు. సాగర్ డిఫెన్స్ టెక్నాలజీతో మత్స్యకారులకు సముద్రంలో మరింత భద్రత లభిస్తుందని తెలిపారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ కృషితో మత్స్య సంపద అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. 11 సీట్లు మాత్రమే ఉన్న జగన్.. 164 సీట్లు గెలిచిన ప్రభుత్వానికి వార్నింగ్ ఇవ్వడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. అసెంబ్లీకి వచ్చే ధైర్యం లేని జగన్.. ప్యాలెస్‌లో కూర్చుని పబ్జీ గేమ్ ఆడుకోవాలని అంటూ మంత్రి వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

నెల్లూరు జిల్లాలో జగన్ రెడ్డి 'గన్ కల్చర్', 'తెరల చాటు రాజకీయం' సాగనివ్వమని మంత్రి హెచ్చరించారు. గతంలో మత్స్యకారులపై కాల్పులు జరిపి ప్రాణాలు తీసిన చరిత్ర జగన్ మోహన్ రెడ్డిది అంటూ విరుచుకుపడ్డారు. కూటమి హయాంలోనే రామాయపట్నం, మూలపేట పోర్టుల పనులు వేగవంతం అయ్యాయని చెప్పారు. 'జగన్ పాదం పడితే సముద్రం కూడా విషపూరితమవుతుంది.. మత్స్యకారులు జాగ్రత్త' అని అన్నారు. అభివృద్ధి రథచక్రాల కింద వైసీపీ అరాచక శక్తులు నలిగిపోవడం ఖాయమని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రపంచ జ్ఞాని అంబేద్కర్ కు నివాళు లర్పించిన గార్లపాటి దాసు.



క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు క్రోసూరు... స్వాతంత్ర సమరయోధుడు విద్యావేత్త ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా క్రోసూరు లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దనున్న బిఆర్ అంబేద్కర్ మరియు బాబు జగజీవన్ రామ్ విగ్రహాల సెంటర్లో బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర హానరబుల్ సేవరత్న గార్లపాటి దాసు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ మేధావి. భారతరత్న కాకుండా గొప్ప ఆర్థికవేత్తగా గుర్తింపు పొందినారు. 1923లో ఆయన రచించిన "ప్రాబ్లం ఆఫ్ రూపీ"గ్రంథంలో భారత కరెన్సీ వ్యవస్థ. బ్యాంకింగ్ విధానలు. మారకపూ విలువలు. బ్రిటిష్ పాలనలో ద్రవ్య విధానాల ప్రభావాలపై లోతైన అధ్యయనం చేసినరాని తెలిపినారు. అంబేద్కర్ స్వతంత్ర కేంద్ర బ్యాంక్ అవసరాన్ని ప్రతిపాదించినారు. తద్వారా తరవాత కాలంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటుకు పునాది పడిందన్నారు. రూపాయి విలువ స్థిరంగా ఉ ఒడేల ప్రభుత్వం తీసుకునే చర్యలు సామాన్య ప్రజలపై భారం కాకుండా ఉ ఒడాలని అంబేద్కర్ అభిప్రాయపడినారనీ అన్నారు. భారత ఆర్థిక విధానాల రూపకల్పనలో ఎలక పాత్ర పోషించారని అన్నారు. భారతదేశానికి ఆయన ఆయన చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ముఖ చిత్రాన్ని ముద్రించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి పల్నాడు జిల్లా అధ్యక్షులు చిలక భాస్కరరావు. పెదకూరపాడు నియోజకవర్గ అధ్యక్షులు కంచర్ల అచ్యుతరావు. శిఖ తిమోతి. తుడుం ఇమ్మానియేల్. కొంపెర్ల రోశయ్య. తాళ్లూరు సైదులు. దాసరి శివ. హానర్బల్ చైర్మన్. రూపకల్పనలో కీలక. తదితరులు పాల్గొన్నారు

# ఇరాన్‌కు చైనా ఆయుధాలు ఇవ్వడం లేదు: డొనాల్డ్ ట్రంప్

మే నెల ప్రారంభంలో బీజింగ్‌లో జిన్‌పింగ్‌తో ట్రంప్ సమావేశం కానున్నారు. కాగా, ఇరాన్‌కు ఏ దేశమైనా సైనిక సహాయం అందిస్తే అమెరికా కఠిన చర్యలు తీసుకుంటుందని ట్రంప్ ఇప్పటికే హెచ్చరించారు. అవసరమైతే భారీ టారిఫ్‌లు విధిస్తామని సంకేతాలు ఇచ్చారు'నేను హోర్ముజ్ జలసంధిని శాశ్వతంగా తెరుస్తున్నందుకు చైనా చాలా సంతోషంగా ఉంది' అని ట్రంప్ ఆ ఇంటర్వ్యూలో అన్నారు 'ఇరాన్‌కు ఆయుధాలు పంపడం లేదని వారు అంగీకరించారు' అని ట్రంప్ పేర్కొన్నారు. తమ దేశం ఇరాన్‌కు ఎలాంటి సైనిక మద్దతు ఇవ్వడం లేదని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇటీవలి రోజుల్లో తరచుగా ప్రకటనలు చేస్తున్న సంగతి తెలిసిందే.

## మహారాష్ట్రలో ఘోరం.. 180 మంది బాలికలపై అఘాయిత్యం.. నిందితుడి అరెస్ట్

ఇంటర్నెట్ డెస్క్: మహారాష్ట్రలో సభ్య సమాజం తలదించుకునేలా.. దారుణం వెలుగులోకి వచ్చింది. సుమారు 180 మంది మైనర్ బాలికలను ప్రేమ పేరుతో వంచించి, వారిపై లైంగిక దాడికి పాల్పడటమే కాకుండా.. ఆ దృశ్యాలను వీడియో తీసి వేధించిన కిరాతకుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. పరాత్వడ నగర నివాసి అయిన మహమ్మద్ అయాజ్ అలియాస్ తన్వీర్ ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, స్నాప్‌చాట్ గ్రూపుల ద్వారా అమాయకపు మైనర్ బాలికలను లక్ష్యంగా చేసుకునేవాడు. వారిని ప్రేమ వలలోకి లాగి, నమ్మకం కుదిరిన తర్వాత ముంబై, పూణే వంటి నగరాలకు తీసుకువెళ్లేవాడు. అక్కడ వారిపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడటంతో పాటు, వారి అశ్లీల వీడియోలు చిత్రీకరించేవాడు. సుమారు 350 అశ్లీల వీడియోలను చిత్రీకరించినట్లు విచారణలో తేలింది.నోరు విప్పితే ఈ వీడియోలను సోషల్ మీడియాలో పెడతానని బెదిరిస్తూ వారిపై నిరంతరం వేధింపులకు పాల్పడేవాడు. ఈ భయంతో చాలా మంది బాధితులు బయటకు చెప్పలేక నరకయాతన అనుభవించారు. కొంతమందిని బెదిరిస్తూ.. బలవంతంగా వ్యభిచారం చేయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాదు, కొన్ని వీడియోలు ఆన్‌లైన్‌లో కూడా షేర్ చేసినట్లు సమాచారం. బాధితుల్లో ఒకరు ధైర్యం చేసి ఫిర్యాదు చేయడంతో ఈ రాకెట్ గుట్టురట్టయింది. ఈ కేసులో వేగంగా స్పందించిన పోలీసులు, అయాజ్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. అయాజ్‌కు కోర్టు ఏడు రోజుల పాటు పోలీసు కస్టడీ విధించింది. అతని వద్ద ఉన్న మొబైల్ ఫోన్లు, స్టోరేజ్ డివైజ్‌లను స్వాధీనం చేసుకున్న పోలీసులు.. అందులో ఉన్న వందలాది వీడియోలను చూసి విస్తుపోయారు. అయితే, ఈ కేసు వెలుగులోకి వచ్చిన తర్వాత అతని ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుంచి అలాంటి చాలా వీడియోలు తొలగించినట్లు తెలుస్తోంది. అయాజ్ ఆ వీడియోలను తన స్నేహితులతో పంచుకున్నాడా? లేక ఏదైనా ముఠాతో పంచుకున్నాడా? అనే విషయంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

## విషాదం.. గ్యాస్ సిలిండర్లు పేలి నలుగురి మృతి

శ్రీ సత్య సాయి జిల్లా, ఏప్రిల్ 15: కదిరి రూరల్ మండలం కుమ్మరవాండ్లపల్లి గ్రామంలోని ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్లు పేలాయి. ఈ ప్రమాదంలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో పది మంది తీవ్రంగా గాయపడ్డారు. గ్యాస్ మంటలు చుట్టు పక్కల వ్యాపించడంతో భారీ ప్రమాదం జరిగింది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు. ఫైర్ సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో గాయపడిన వారిని వెంటనే కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం ధాటికి ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది.గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం. ఘటనా స్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గ్యాస్ మంటలు వేగంగా వ్యాపించడంతో స్థానికులు భయపడి బయటకు పరుగులు తీశారు.

## విధి నిర్వహణయే ఘనతకు మార్గం



క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు విధి నిర్వహణయే ఘనతకు మార్గమని , డాక్టర్ రవికుమార్ ఇందిరా ప్రియదర్శిని అర్బన్ హెల్త్ సెంటర్ లో ఆయన చేసిన సేవలు అమోఘమని వక్తలు కొనియాడారు. డాక్టర్ రవికుమార్ ఇందిరా ప్రియదర్శిని అర్బన్ హెల్త్ సెంటర్లో వైద్యాధికారిగా సేవలందించి క్రోసూరు వైద్యాధికారిగా బదిలీ అయిన సందర్భంగా ఆయనకు బుధవారం గుంటూరు లోని ఇందిరా ప్రియదర్శిని అర్బన్ హెల్త్ సెంటర్లో వైద్య సిబ్బంది ఘనంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని క్రోసూరు ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ అభిలాషించారు. ఈ సందర్భంగా శాంసన్ వైద్యాధికారి రవికుమార్ ను దుశాలవాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## మానసిక వికాసానికి తోడ్పాటునందించాలి

వేటపాలెం ఏప్రిల్ 15 (క్రైమ్ కౌంటర్) : పిల్లల మానసిక వికాసానికి, ఉ త్సాహానికి తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు సజ్జ పుష్పవల్లి తెలిపారు, వేటపాలెం సెక్టర్ పరిధిలోని సర్వోదయ కాలనీ వన్ కేంద్రంలో బుధవారం జరిగిన పోషణ్ పక్వాడా కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా పుష్పవల్లి మాట్లాడుతూ ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రంలో చదువుకుంటున్న చిన్నారులను పార్కులకు తీసుకువెళ్లి చిన్నారులతో ఆటలాడించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. తద్వారా వారి మానసిక ఎదుగుదలకు ఎంతో తోడ్పాటు నందించిన వారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కానిస్టేబుల్ పద్మజ, ఎంఎల్ హెచ్పి శిరోరాణి, అంగన్వాడీ కార్యకర్తలు రత్నకుమారి, కాశమ్మ చిన్నారుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



పెదకూరపాడు అమరావతి అన్నా క్యాంటిన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలుకుతున్న శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు మరియు గుంటూరు నగర మాజీ మేయర్ శ్రీ కన్నా నాగరాజు గారు

## అన్నా క్యాంటీన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే తెనాలి



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం : ఫిరంగిపురం గ్రామంలో అన్నా క్యాంటీన్ ను ప్రారంభించిన తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రన్న పేదల పక్షపాతి అని, పేదల ఆకలి తీర్చేవాడని అన్నారు. ప్రతీ రోజు 2.10 లక్షల మందికి కూటమి ప్రభుత్వం భోజనం పెడుతోందని,ఏ ఒక్కరూ ఆకలితో ఉండకూడదన్న సంకల్పంతో 207 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసిన ప్రజా ప్రభుత్వం తాజాగా మరికొన్ని అన్న క్యాంటీన్లు అందుబాటులోకి తీసుకొస్తోందని నేడు ప్రారంభించబోయే 62 క్యాంటీన్లతో ఈ సంఖ్య 269కి పెరుగనుందని రూ. 5కే పేదలకు కడుపునిండా నాణ్యమైన భోజనాన్ని ప్రభుత్వం అందిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రైం కౌంటర్ గుంటూరు

# పారిశుధ్య పనులపై ఆకస్మిక తనిఖీలు -కమిషనర్ రఘునాధ రెడ్డి






**బాపట్ల, ఏప్రిల్ 15( క్రైమ్ కౌంటర్):** బాపట్ల పురపాలక సంఘం కమిషనర్ జి రఘునాథరెడ్డి బుధవారం ఉదయం పట్టణంలోని పలు వార్డులను ఆకస్మికంగా సందర్శించి పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జీబీసీ రోడ్, సీబీజెడ్ చర్చ్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న శుభ్రత కార్యక్రమాలను సమీక్షించి, అక్కడి పారిశుధ్య కార్మికులతో నేరుగా మాట్లాడారు. ప్రతి రోజు వార్డులలో నిర్వహించే పనులపై వివరాలు తెలుసుకుని, పనులు మరింత సమర్థవంతంగా కొనసాగించాలని సూచించారు. అనంతరం ఆయన అన్నా కాంటీన్‌ను సందర్శించి, అందిస్తున్న ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, అన్నా కాంటీన్ బయట ప్రాంగణంలో గ్రీన్ రూఫ్ మ్యాట్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తదుపరి డంప్ యార్డ్‌ను సందర్శించిన కమిషనర్, అక్కడ జరుగుతున్న పనులను సమీక్షించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ నజీర్‌ను సంప్రదించి చెత్త నిర్వహణ విధానాలపై వివరాలు తెలుసుకుని, మరింత సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

# హెల్మెట్ ధరించండి -ప్రాణాలను కాపాడుకోండి

## చీరాలలో 'శిరోరక్ష - ప్రాణరక్ష'పై పోలీసుల అవగాహన కార్యక్రమం






**చీరాల, ఏప్రిల్ 15 (క్రైమ్ కౌంటర్):** బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న 'శిరోరక్ష – ప్రాణరక్ష' కార్యక్రమంలో భాగంగా బుధవారం చీరాల పట్టణంలో పోలీసులు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. చీరాల డీఎస్పీ మోయిన్ ఆదేశాలు, ఒకటవ పట్టణ సీఐ సుబ్బారావు సూచనలతో పట్టణంలోని ప్రధాన కూడళ్లలో పోలీసులు బందోబస్తు నిర్వహించి వాహనదారులకు హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై పవన్ కుమార్, మహిళా ఎస్సై వాణిశ్రీ తమ సిబ్బందితో కలిసి వాహనదారులను తనిఖీ చేశారు. నిబంధనలు పాటిస్తూ హెల్మెట్ ధరించిన వాహనదారులను ట్రాఫిక్ ఎస్సై పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. క్రమశిక్షణతో వాహనాలు నడిపే వారిని ప్రోత్సహించడం ద్వారా ఇతరుల్లో మార్పు వస్తుందని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాల సమయంలో 90 శాతం వరకు ప్రాణాపాయం తప్పించుకోవచ్చని శాస్త్రీయంగా నిరూపితమైందని తెలిపారు. హెల్మెట్‌ను కేవలం జరిమానా తప్పించుకునే సాధనంగా కాకుండా, వ్యక్తిగత భద్రత కోసం తప్పనిసరిగా ధరించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 16 నుండి ముమ్మర తనిఖీలు చేపట్టనున్నట్లు పోలీసులు హెచ్చరించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐ సుబ్బారావు, ట్రాఫిక్ ఎస్సై పవన్ కుమార్, ఎస్సై రాజ్యలక్ష్మి, ఎస్సై వాణిశ్రీ, శక్తి టీం కానిస్టేబుల్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో ధనలక్ష్మి ఆధ్వర్యంలో జనాభా లెక్కలపై శిక్షణ






**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో జనాభా లెక్కల పై శిక్షణ కార్యక్రమం మండల తాసిల్దార్ ఎన్. ధనలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఇన్నిమూరేటర్లకు, మరియు సూపర్వైజర్లకు ఫీల్డ్ మీద అవగాహనకు సంబంధించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాంబశివరావు, న్యాంతుల్లా లచే శిక్షణ గురించి సొంతంగా తెలియజేశారు. ఎంపీడీవో సాయిలీల, పెదకూరపాడు ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కెవి రమణ మరియు జనాభా లెక్కల టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు హాజరయ్యారు.

# సూర్యలంక బీచ్ వద్ద అక్రమ టోల్ వసూళ్లపై కఠిన చర్యలు



**బాపట్ల, ఏప్రిల్ 15 (క్రైమ్ కౌంటర్):** సూర్యలంక బీచ్ ప్రాంతంలో అనధికారికంగా టోల్ వసూలు జరుగుతున్న ఘటనపై జిల్లా కలెక్టర్ తీసుకున్న చర్యలు స్థానికంగా చర్చనీయాంశమయ్యాయి. బీచ్ వద్ద ఏర్పాటు చేసిన అక్రమ టోల్ షేడ్‌ను కలెక్టర్ స్వయంగా పర్యవేక్షిస్తూ తొలగింపజేయడం ప్రజలు స్వాగతించారు. అయితే, ఇప్పటివరకు అనధికారికంగా టోల్ వసూలు చేసిన వ్యక్తులు మరియు వారికి సహకరించిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కొంతమంది అధికారుల పేర్లు చెప్పుకుంటూ, అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఈ నేపథ్యంలో, అక్రమ వసూళ్లకు పాల్పడిన వారిపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. "చట్టం అందరికీ సమానం" అనే నినాదాన్ని అమలు చేసే విధంగా అధికారులు వ్యవహరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ కోసం దరఖాస్తులు సమర్పణ



**వేటపాలెం ఏప్రిల్ 15 (క్రైమ్ కౌంటర్):** బాపట్ల జిల్లా వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ పరిధిలోని రావూరిపేట గ్రామానికి చెందిన చేనేత కార్మికుల సంక్షేమం కోసం కీలక చర్యలు చేపట్టారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్ సదుపాయం పొందేందుకు అవసరమైన పత్రాలను గ్రామస్థాయిలో పూర్తిచేసి, చీరాల హ్యాండ్లూమ్ కార్యాలయంలో అధికారులకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు వోలుకుల కోటయ్య, గ్రామ బూత్ కన్వీనర్ గుత్తి కుమార్ బాబు, సజ్జ సుబ్బారావు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి తమవంతు సహకారం అందిస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ చర్య ద్వారా గ్రామంలోని చేనేత కార్మికులకు ఉపశమనం లభించనుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఐ హెచ్ఆర్ఎఫ్ ఉమెన్ సెల్ తిరుపతి జిల్లా చైర్మన్ గా వి నలిని కుమారి ఎంపిక



**క్రైమ్ కౌంటర్ న్యూస్ : కర్నూలు** అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ ఉమెన్ సెల్ తిరుపతి జిల్లా చైర్మన్ గా తిరుపతి జిల్లా రేణిగుంట్ల కు చెందిన వి నలిని కుమారి గారు ఎంపికైనట్లు ఐ. హెచ్ఆర్ఎఫ్ నేషనల్ చైర్మన్ సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది కొంగర అనిల్ కుమార్ గారు న్యూఢిల్లీ లోని జాతీయ ప్రధాన కార్యాలయం నుండి అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారని సంస్థ నేషనల్ వైస్ చైర్మన్ ఆర్ .కంబగిరి స్వామి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం నూతనంగా తిరుపతి జిల్లా ఉమెన్ సెల్ చైర్మన్ గా ఎంపికైన నలిని కుమారి గారు మాట్లాడుతూ సంస్థ నియమ నిబంధనల మేరకు భారత రాజ్యాంగంలోని చట్టాలను మహిళల హక్కులను అవగాహన కల్పిస్తూ బాల్య వివాహాలను అరికట్టే దిశగా మహిళలపై జరుగుతున్న దాడులను అత్యాచారాలను అరికట్టే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మహిళల సంరక్షణ పరిరక్షణ కొరకు విధులు నిర్వహిస్తూ మహిళల సమస్యల పరిష్కారంకై తమ వంతు కృషి చేస్తానని తెలిపారు

# ధర్మదాత కొమ్మలపాటి మళ్లీ లైన్ లోకి

**: క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** పెదకూరపాడు ముద్దుబిడ్డ, ప్రజా నాయకుడు పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు, మాజీ పెదకూరపాడు శాసనసభ్యులు కొమ్మలపాటి శ్రీధర్ ను చంద్రబాబు ఆంధ్రరాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా బుధవారం నియమించారు . కొన్నాళ్లుగా ఆయన తెలుగుదేశం పార్టీలో ఏ పదవి లేకుండా పక్కనే ఉండటం కార్యకర్తలు జీర్ణించుకో లేకుండా ఉన్నారు . మరలా ఈసారి రాష్ట్రానికే ఉప అధ్యక్షులుగా ఉండటం పల్నాడు జిల్లా తెలుగు తమ్ముళ్లుకూ, కొమ్మాలపాటి అభిమానుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. అభిమాన నాయకుడు మరలా లైన్లోకి రావడంతో కార్యకర్తల్లో ఉత్సాహం నింపుకుంది. ఈ సందర్భంగా కొమ్మాలపాటి మాట్లాడుతూ సీఎం చంద్రన్నకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు . ఇటు పల్నాడు జిల్లాలో ఆయన సొంత నియోజకవర్గం పెదకూరపాడు లో సీనియర్ నాయకులు కార్యకర్తలు కొమ్మలపాటికి శుభాకాంక్షలు తెలియజేశారు.





## డీఎస్పీనీ ఆత్మీయంగా కలిసిన గంగారావు

: క్రైంకౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ : పెదకూరపాడు నియోజకవర్గ బీసీ సెల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుంజా గంగారావు బుధవారం అమరావతి బందోబస్తు వచ్చిన నరసరావుపేట డిఎస్పి మేదరమెట్ల హనుమంతరావు మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గ్రామాలలో ప్రశాంత వాతావరణ ఉండేలా నాయకులు చూడాలని గంగారావుకి సూచించారు. డీఎస్పీని కలిసినందుకు గంగారావు సంతోషం వ్యక్తం చేశారు.

## చంద్రబాబు సభకు హాజరైన అచ్చంపేట మండలం నాయకులు



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : బుధవారం అమరావతిలో అన్న కాంటీన్ ప్రారంభోత్సవానికి హాజరైన చంద్రబాబు బహిరంగ సభకు అచ్చంపేట మండలం నుండి కూటమి నాయకులు మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు.

## మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర టీడీపీ వాణిజ్య విభాగా ఉపాధ్యక్షులు కనిగిరి శ్రీనివాసరావు..



క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి పిడుగురాళ్ళ:పట్టణం లోని జానపాడు రోడ్డు లో గల భగవాన్ శ్రీసత్యసాయి మందిరం వారి ఆధ్వర్యంలో పిడుగురాళ్ల పట్టణంలోని ఆర్ టీ సి బస్టాండ్ నందు ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని రాష్ట్ర టీడీపీ వాణిజ్య విభాగా ఉపాధ్యక్షులు కనిగిరి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ తురక వీరాస్వామి పిడుగురాళ్ల పట్టణ టిడిపి కన్వీనర్ పిల్లి చెన్నారావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వడ్డవల్లి సర్వేశ్వరరావు వడ్డవల్లి సాంబశివరావు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త సాంబశివరావు (వనజ) గర్రె నాగేశ్వరరావు కూటమి ప్రభుత్వ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా మద్దిరాల గంగాధర్



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పాలిట పెన్నిధి, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ ను చంద్రబాబు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా బుధవారం నియమించారు మద్దిరాల గంగాధర్ మాట్లాడుతూ చంద్రన్న, లోకేష్ బాబుకు కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. నాపై పెట్టిన బాధ్యతను శక్తి వంచన లేకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు గంగాధర్.

# అభివృద్ధికి అంబాసిడర్ నంబూరు శంకర్రావు

- టిడిపి నేతలు కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు
- నియోజకవర్గం అభివృద్ధికి శంకర్రావు ఎంతో కృషి చేశారు
- చేసిన అభివృద్ధి కళ్ళ ముందు కనబడుతున్న బొకాయిస్తున్నారు.
- పెదకూరపాడు లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్సీపీ నాయకులు

క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల పాలనలో పెదకూరపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమం నియోజకవర్గ చరిత్రలో ఎప్పుడు జరగనంతగా జరిగిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, తాటికొండ నియోజకవర్గ పరిశీలకులు ఈదా సాంబిరెడ్డి అన్నారు. బుధవారం పెదకూరపాడు ఎంపీపీ, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెల్లంకొండ మీరయ్య గృహమునందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబిరెడ్డి, మీరయ్య, ఎస్సీ సెల్ నాయకులు పిచ్చియ, కాపు నాయకులు మల్లెల కోటేశ్వరరావు,మైనార్టీ నాయకులు సుభాని, అచ్యుత్ రావు, మరియన్నలు మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధికి నంబూరు శంకరరావు బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. నియోజకవర్గంలో , పెదకూరపాడు మండలంలో రూ. కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని తెలిపారు. పెదకూరపాడు లో సామాజిక ఆరోగ్య కేంద్రం, గ్రామ సచివాలయాలు, హెల్త్ సెంటర్లు, రైతు భరోసా కేంద్రాలు, జలజీవిని మిషన్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు, చివరి భూముల వరకు సాగునీరు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కాలనీలలో సిసి రోడ్లు, డ్రైన్లు, షాదీ ఖానాలు, కమ్యూనిటీ హాలు, తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతో కళ్యాణ మండపం, దేవాలయాల అభివృద్ధి, లింకు రోడ్లు, నాడు నేడు కింద చేసిన పాఠశాలల అభివృద్ధి, పాలిటెక్నిక్ కళాశాల, అచ్చంపేట మోడల్ పోలీస్ స్టేషన్, పెద్ద ముదురు వద్ద బ్రిడ్జి నిర్మాణం, కృష్ణా నదిపై బ్రిడ్జి నిర్మాణం, అమరావతి బెల్లంకొండ రహదారి కళ్ళకు కనబడుతున్న ఆస్తులని టిడిపి వారికి తెలియదా అని ప్రశ్నించారు. కనీస అవగాహన లేకుండా పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత నంబూరు శంకరరావు పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోమన్నారు. నియోజకవర్గంలో తిరగనీయమని టిడిపి నేతలు మాట్లాడటం బెదిరింపు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. టిడిపి రెండేళ్ల



పాలనలో ఏం చేసిందని ప్రశ్నించారు. పార్టీలకు అతీతంగా నంబూరు శంకరరావు అన్ని వర్గాలకు సహాయం చేశారన్నారు. గత ప్రభుత్వ హాయంలో కోట్ల రూపాయలు అంత నష్ట బీమా కింద రైతులు అందించామన్నారు. టిడిపి రెండేళ్ల పాలనలో ఏం చేసిందన్నారు. అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాళ్లు విరిసిరారు. దుల్హన్ పథకం అమలు చేస్తామని చెప్పిన టిడిపి ఆ పథకాన్ని వదిలేసిందన్నారు. కొత్త పింఛన్లు, గృహ నిర్మాణాలు, కార్పొరేషన్ రుణాలు, ఆడబిడ్డ నిధి పథకం ఎక్కడ అని ప్రశ్నించారు. శంకరరావు పై అవాకులు, చవాకులు పేలితే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఆర్టిఐ విభాగం అధ్యక్షులు అంచూరు హనుమ రెడ్డి, నల్లపాటి యెహోను, షేక్ బాజీ,రహం,కీసర గంగాధర్ రెడ్డి, కోటిరెడ్డి, కంచర్ల గోవిందరావు, గుడిపూడి అశోక్, కాసుల బాధ వెంకటేశ్వర్లు,కరీం మాస్టర్, ఈసుబుఖాన్, సుభాని, నాగయ్య, దేవీలాల్, వెలితోటి చిన్నబాబు, వేమవరపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా జరిగిన ఎమ్మెల్యే అరవింద బాబు జన్మదిన వేడుక.

క్రైమ్ కౌంటర్: నరసరావుపేట ప్రతినిధి (జీ.ఎం.కే. గాంధీ)నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి.?నరసరావుపేట నియోజకవర్గ ప్రజల కొరకై తన సమయాన్ని వెచ్చిస్తూ నిరంతరం ప్రజల క్షేమం కోరుకునే శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పుట్టినరోజు సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఆయన జన్మదినాన్ని పండుగలా జరుపుకున్నారు. ?తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే అరవింద బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నరసరావుపేటలో కోలాహల పండుగ వాతావరణం నెలకొంది. పార్టీ నాయకుల, కార్యకర్తల,అభిమానుల మధ్య ఎమ్మెల్యే భారీ కేక్ ను కట్ చేసి వారితో సంతోషాన్ని పంచుకున్నారు. ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు,పండ్లు పంపిణీ మరియు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు,మహిళలు ఆయనకు మంగళహారతులు ఇచ్చి నిండునూరేళ్లు వర్ధిల్లాలని ఆశీర్వదించారు.
ప్రజల సేవలోనే పరమార్థం వెతుక్కుంటూ నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు ఇలాంటి మరిన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.రావి పాడు రోడ్డులోని ప్రముఖ విద్యా రంగ వేత్త కృష్ణ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్యకు చెందిన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ



జన్మదిన కార్యక్రమంలో మండల,గ్రామ నాయకులు వేలాదిగా నియోజకవర్గ ప్రజలు,అభిమానులు కార్యకర్తలు,ఎస్సి,ఎస్ టి,బీసీ,మైనారిటీ నాయకులు,పలు సేవా రంగ ప్రతినిధులు మహిళలు పాల్గొని ఎమ్మెల్యే అరవింద బాబుకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో భోజన సదుపాయాలు ఏర్పాటు చేసారు.కొల్లి బ్రహ్మయ్య అన్నీ తానై కార్యక్రమాన్ని విజయవంతంగా పర్యవేక్షించారు.

# సి ఆర్ జెడ్ నిబంధనలకు తూట్లు

- పల్లెపాలెం తీరంలో అక్రమ నిర్మాణాలు
- అధికారుల మౌనం, మత్స్యకారుల ఆవేదన




చిన్నగంజాం ఏప్రిల్ 15 (క్రైమ్ కౌంటర్): చిన్నగంజాం కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సి ఆర్ జడ్) నిబంధనలను బహిరంగంగా ఉల్లంఘిస్తూ పల్లెపాలెం గ్రామ సముద్ర తీర ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, స్థానిక కాంట్రాక్టర్లతో కుమ్మక్కు కారణంగా పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని స్తానిక మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. సముద్ర అలల గరిష్ఠ రేఖ (హెచ్ టి ఎల్) నుండి కేవలం 10 మీటర్ల దూరంలోనే “సిట్టింగ్ బెంచెస్” పేరుతో నిర్మాణాలు పూర్తి చేయడం సి.ఆర్.జెడ్ నిబంధనలకు నీళ్లోదలడమే నని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సముద్ర అలల గరిష్ఠ రేఖ (హెచ్ టి ఎల్) నుండి 200 మీటర్ల పరిధిలోని నో డెవలప్మెంట్ జోన్ (యన్ డి జెడ్) లో బోర్‌వెల్, సంప్‌లు, డ్రెస్సింగ్ రూములు, కమ్యూనిటీ టాయిలెట్లు వంటి నిర్మాణాలు చేపట్టడంపై మత్యకారుల ఫిర్యాదుతో మరింత వివాదాస్పదంగా మారింది. ముఖ్యంగా, పర్యావరణానికి అత్యంత సున్నితమైన సి.ఆర్.జెడ్ –1 కేటగిరీకి చెందిన ఇసుక దిన్నెలను ధ్వంసం చేసి నిర్మాణాలు చేపట్టడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ చర్యలు పర్యావరణ సంరక్షణ చట్టం, 1986 మరియు సి.ఆర్.జెడ్ నోటిఫికేషన్ -- 2019 నిబంధనలకు విరుద్ధమని మత్స్యకారులు చెబుతున్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ నిర్మాణాలకు 15వ ఆర్థిక సంఘం టైడ్ గ్రాంట్ నిధులను దారిమళ్ళించి రూ.49.50 లక్షలు కేటాయించినట్లు వారు చెబుతున్నారు. పనులు పూర్తికాకుండానే పూర్తి అయినట్లు తప్పుడు నివేదికలు సమర్పించి ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసినట్లు మత్స్యకారులు చెబుతున్నారు. ఈ నిర్మాణాలు ప్రజలకు ఉపయోగపడకపోగా, అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారే అవకాశం ఉందనీ వారు ఆరోపిస్తున్నారు. మత్స్యకారుల జీవనాధారం, సముద్ర తీర జీవవ్యవస్థ తీవ్ర ప్రమాదంలో పడిందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మత్స్యకారులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తూ, అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని, బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, ఇసుక దిన్నెల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని, స్వతంత్ర నిపుణుల కమిటీతో విచారణ జరిపించి, పర్యావరణ నష్టాన్ని అంచనా వేయించి, సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలనీ వారు జిల్లా కలెక్టర్ ను కోరారు.

మండలాధ్యక్షుని ఆధ్వర్యంలో ...

ఈ వ్యవహారం అంతా మండలాధ్యక్షుని ఆధ్వర్యంలో జరగడం స్తానికంగా చర్చనీయాంశంగా మారింది. గత ప్రభుత్వంలో ఎన్నికైన మండలాధ్యక్షుడు కూటమి ప్రభుత్వంలో కూడా అధికార యంత్రాంగాన్ని ఇష్టానుసారం ఉపయోగిస్తున్నారనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అధికారులను కలుపుకుని అవినీతికి పాల్పడుతూ ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారనీ మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ కు అందిన ఫిర్యాదుపై విచారణకు ఆదేశించినట్లు మత్స్యకారులు చెబుతున్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, పంచాయితీరాజ్, రెవెన్యూ అధికారులతో సంయుక్త విచారణ జరిపి నివేదిక సమర్పించవలసినదిగా ఆదేశించినట్లు తెలుస్తోంది.

క్రైమ్ కౌంటర్ ప్రకాశం

గురువారం 16 ఏప్రిల్ 2026



**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా....**రాచర్ల మండల ఎస్ఐ పాదర్తి కోటేశ్వరరావు విద్యార్థులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా బుధవారశీ ప్రజా పవర్ దినపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ పరీక్షల్లో ఫెయిల్ అయినా నిరుత్సాహపడకూడదని, ఆత్మహత్యల వంటి నిర్ణయాలు తీసుకోవడం పిరికితనం అన్నారు..గెలుపు-ఓటములు సహజమని, ఓటమితో కృంగిపోకుండా మళ్లీ పట్టుదలతో ప్రయత్నించాలని సూచించారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకుని కష్టపడి చదివి మంచి భవిష్యత్తు సాధించాలని పిలుపునిచ్చారు.....

## మురికి పాలిటీ"" పై ఎమ్మెల్యే ఇంటూరి అగ్రహం



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం,**కందుకూరు పట్టణంలోని పారిశుధ్య నిర్వహణను పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలనే దృఢ సంకల్పంతో ,ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పట్టణంలోని ఉప్పుచెరువు, జనార్ధన కాలనీ, ఆర్టీసీ డిపో, ఎన్జీవో. కాలనీ పరిసరాలను ఆసాంతం క్షుణ్ణంగా పరిశీలించి, పారిశుధ్య నిర్వహణపై స్థానిక ప్రజల నుండి పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. మురుగుపారుదల లో ప్రస్ఫుటమైన అడ్డంకులను చూచి, పురపాలక సిబ్బందిపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కాలువలు పూడిక తీయకపోవడం వల్ల ఆయా ప్రాంతంలో వెదజల్లుతున్న దుర్గంధాన్ని భరించలేకపోతున్నామని అక్కడి ప్రజలు ఎమ్మెల్యే ఆయనకు విన్నవించారు . ఈ విషయంపై ఆయన స్పందిస్తూ ,""పారిశుధ్యం పడకేస్తే""' ప్రజలు జబ్బుల బారిన పడక ఏమవుతుందని తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేయాలని పురపాలక బాధ్యులను ఆదేశించారు. రోడ్లు, డ్రైన్లు లేని ప్రాంతాలలో వెనువెంటనే వాటి ఏర్పాటుకు కార్యాచరణ చేపట్టాలని పురపాలక బాధ్యులను ఆదేశించారు. డిపో పరిసర ప్రాంతాల్లో చెత్త చదారం ఉ ండడం పై మేనేజర్ శ్రీనివాసరావును ప్రశ్నించారు. డస్ట్ బిన్ లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. డిపో ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట అధికారులు టిడిపి నాయకులు ఉన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి!



**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,**అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని నేషనల్ డైరెక్టర్. ఇండస్ట్రియల్. వర్కర్స్ బోర్డు షైక్ సిద్దాంభి. అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా బీజేఎంఎస్ ప్రతి పార్టీ కార్యాల యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలను వేసి ఘనంగానివాళు లర్పించారు.. భారత రాజ్యాంగ రూపకర్త మనుషులందరూ సమానమేనని భావించి ప్రతి ఒక్కరికి రాజ్యాంగపరంగా ఉండే హక్కులు అందరికీ సమానంగా ఉండాలని అందరికీ న్యాయం జరగాలని చాటిన ఏకైక మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు అటువంటి మహనీయుని స్ఫూర్తిగా తీసుకొని నేటి తరం కూడా ఆయన బాటలో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు.. బీద బడుగు బలహీన వర్గాల వారి కోసం కుల మతాలకు అతీతంగా.. రాజ్యాంగాన్ని అందరికీ అందేలా చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. నేటి తరం సినిమాలు సెల్ఫోన్లో లాంటి వాటిపై దృష్టి కాకుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క చరిత్ర గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నా రని ఆమె చెప్పారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలను వేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోబి జె ఎం ఎస్ పార్టీ. నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## గ్రూప్ - 2 విజేతకు అభినందన



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణంలోని ఆదిఆంధ్రకాలనీకి చెందిన పర్సు సురేష్... ఇటీవల జరిగిన గ్రూప్-2 పరీక్షల్లో ఉత్తమ ఫలితం సాధించి సబ్ రిజిస్టర్ గా ఎంపికయ్యారు. గతంలో రెవిన్యూ డిపార్ట్మెంట్ లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూకష్టపడి ఉద్యోగం సాధించారు. ఈ నేపథ్యంలో శాసనసభ్యులు లిఇంటూరి నాగేశ్వరరావును సురేష్ మర్యాదపూర్వకంగా కలవగా, అతనిని ఆయన సత్కరించి అభినందించారు. నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, నాయకులు పర్సు నాగేశ్వరరావు, చదలవాడ కోటేశ్వరరావు, ఐజాక్, రామయ్య తదితరులు సురేష్ కు శుభాకాంక్షలను తెలిపారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి



**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,** మహాత్మా గాంధీ రోడ్డు లోని ఠాగూర్ గ్రంథాలయం లో అంబేద్కర్ జయంతి సందర్భంగా చిన్నారులకు క్విజ్ పోటీలు బుధవారం జరిగాయి. ఈ కార్యక్రమశీ సరస్వతీ సామ్రాజ్య అధ్యక్షులు ప్రొఫెసర్ శ్రీ అయ్యంకి మురళీకృష్ణ సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.ఎస్ బేగ్ పాల్గొని క్విజ్ విజేతలకు బహుమతులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ చాలా గొప్ప వ్యక్తి అని మన రాజ్యాంగ రూపకర్త అనీ ఆయన చిన్నప్పుడు నుంచి చాలా కష్టపడి చదువుకొని గొప్ప న్యాయవాదిగా ఆర్థికవేత్తగా, సామాజిక సంస్కర్తగా ఎదిగారని ప్రతి పిల్లలు అంబేద్కర్ జీవిత చరిత్ర చదువుకొని ఆయన చెప్పిన విధానాలను అవలంబించాలని కోరారు. ఆయన జీవితం పిల్లలకు చదువు, కష్టపడటం, సమానత్వం, ధైర్యం వంటి విలువలను నేర్పుతుందని పేర్కొన్నారు. ఆయన పిల్లలకు విద్య చాలా ముఖ్యమని తెలియజేశారు. ఆయన సమానత్వం హక్కులు అనగారిన వర్గాల కోసం జీవితాంతం పోరాడారని తెలియజేశారు అనంతరం క్విజ్ లో గెలుపొందిన విద్యార్థులను మెడల్స్ తో సత్కరించారు. ప్రథమ బహుమతి విజేతలు కీర్తన ,జ్ఞానేశ్వరి జయ సాయి వాగ్దేవి ద్వితీయ బహుమతి బాలాజీ వైష్ణవి జోత్స్న జయప్రద విజేతలకు అందజేశారు. అందజేశారు. ఈ కార్యక్రమం జూనిర్వహణకే రమాదేవి గ్రంథాలయాధికారి ఈ కార్యక్రమంలో క్విజ్ మాస్టారుగా దేవ్ వరలక్ష్మి పాల్గొన్నారు. వివిధ స్కూల్స్ విద్యార్థులు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ అందజేయాలి

### కూటమి సర్కార్ కు వైసిపి నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ డిమాండ్,




**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా...** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ అందేలా చర్యలు తీసుకోవాలని కూటమి సర్కార్ కు వైసిపి మైనార్టీ అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ డిమాండ్ చేశారు. రేషన్ కార్డ్ లబ్ధిదారులకు రేషన్ లేదని వాటి స్థానంలో డబ్బులు అందజేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దీంతో పేదలైన రేషన్ కార్డు లబ్ధిదారులు ఆ సొమ్ముతో బయట పెరిగిన ధరల కు అనుగుణంగా రేషన్ కొనుగోలు చేయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తిత్వం చేశారు . కాబట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ద్వారా రేషన్ పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వైసిపి హయాంలో ఇంటివద్దకే రేషన్ చేర్చే ప్రక్రియ కొనసాగేదని, ఇంటి వద్దనే నిశ్చింతగా పేద లబ్ధిదారులు రేషన్ పొందే వారిని ఆయన గుర్తు చేశారు. కూటమి సర్కార్ రాకతో ఆ అవకాశాన్ని రాష్ట్ర ప్రజలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి సర్కా రేషన్ పంపిణీలో చేస్తున్న చర్యలతో రాష్ట్ర ప్రజల భ్రమలు ఈ ప్రభుత్వం పై తొలగిపోతున్నాయని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే వైసీపీ సర్కార్ మళ్లీ వస్తుందని ఇంటి వద్దకే రేషన్ తీసుకొని వస్తుంది ఆయన హామీ ఇచ్చారు. ఇది జగన్ ఇచ్చే హామీ అని, అందుకే వైసిపి ప్రతి నేత కార్యకర్త ఈ హామీని నిర్భయంగా ఇస్తున్నారని ఆయన పేర్కొన్నారు....





## ఆర్టీసీ గ్యారేజీ సిబ్బందికు అగ్ని ప్రమాదాల అవగాహన

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ప్రమాదాలను గురించి ఆర్టీసీ డిపో గ్యారేజ్ లో సిబ్బందికు బుధవారం అవగాహన కల్పించారు. అగ్నిమాపక శాఖ కేంద్ర కార్యాలయ అధికారిఎం. చంద్రమౌళిమాట్లాడుతూ అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. కేసరగుంట కాలనీలో గుడిసెల ప్రజలకు అగ్ని ప్రమాదాలు జరగ కుండా నివారణ చర్యలను తెలియజేశారు. ఎక్కడైనా సరే అగ్ని ప్రమాదం జరిగితే వెంటనే అగ్నిమాపక శాఖ వారికి సమాచారంను తెలియజేయాలన్నారు. అగ్నిమాపక శాఖ యొక్క వారోత్సవాల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## కదిరి ప్రమాద ఘటనపై స్పందించిన హోం మంత్రి



**అమరావతి, ఏప్రిల్ 15 క్రైమ్ కౌంటర్ న్యూస్):** శ్రీసత్యసాయి జిల్లా కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి గ్రామంలోని ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్లు పేలిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో నలుగురు మరణించగా.. మరో పది మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు. ఫైర్ సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో గాయపడిన వారిని వెంటనే కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం ధాటికి ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. ఈ ఘటనపై రాష్ట్ర హోం మంత్రి అనిత స్పందించారు. శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్,ఎస్పీతో ఫోన్లో మాట్లాడి.. ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. ఈ ఘటనలో నలుగురు మృతి చెందడం అత్యంత బాధాకరమని హోం మంత్రి అనిత తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో గాయాలైన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. వెంటనే సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హోం మంత్రి అనిత హామీ ఇచ్చారు.

## విశాఖ తూర్పు వైసీపీ నేతల భేటీ



**ఏప్రిల్ 15 క్రైమ్ కౌంటర్ న్యూస్):**విశాఖ తూర్పు నియోజకవర్గ వైఎస్సార్సీపీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు ఆధ్వర్యంలో పార్టీ కమిటీల నిర్మాణంపై బుధవారం సమీక్షా సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ పరిశీలకులు పేడాడ రమణికుమారి, అసంపూర్తిగా ఉన్న వార్డు కమిటీలను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. దరఖాస్తు చేసుకున్న సభ్యుల వివరాలను త్వరగా వెరిఫికేషన్ చేయాలని, అప్పుడే కేంద్ర కార్యాలయం నుంచి గుర్తింపు కార్డుల ముద్రణ జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, వార్డు అధ్యక్షులు, వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఎవరెస్టు'ను అధిరోహిస్తాం

**అమరావతి, ఏప్రిల్ 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఎవరెస్టు బేస్ క్యాంపు అధిరోహించేందుకు రాష్ట్రంలోని ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు సిద్ధమయ్యారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో 8 మంది బాలికలు సహా 21 మంది విద్యార్థుల బృందం ఎవరెస్టు బేస్ క్యాంప్ అధిరోహణ యాత్ర చేపట్టనుంది. ఏప్రిల్ 15 నుంచి 30 వరకు ఈ సాహసయాత్ర సాగనుంది. 5364 మీటర్ల ఎత్తులో ఉన్న బేస్ క్యాంప్‌ను రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో 9 నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు అధిరోహించనున్నారు. 15వ తేదీ(నేడు) మధ్యాహ్నం నేపాల్ రాజధాని ఖత్మాండూకు చేరుకుంటారు. అక్కడి నుంచి పర్వతారోహణ యాత్ర ప్రారంభం కానుంది. ఈ యాత్రను మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ మంగళవారం ఉండవల్లిలోని ఆయన నివాసంలో లాంఛనంగా ప్రారంభించారు.వడపోసి ఎంపిక: ఈ యాత్రకు జిల్లాల నుంచి పోటీలు నిర్వహించి ఫైనల్‌గా 21 మందిని యాత్రకు ఎంపిక చేశారు. మార్చిలో లద్దాఖ్‌లో వారికి ప్రాక్టీస్ ఇప్పించారు. అక్కడి పరిస్థితులకు అలవాటయ్యేలా 12 రోజులు శిక్షణ ఇచ్చారు. అనంతరం గండికోటలోని అడ్వెంచర్ స్పోర్ట్స్ అకాడమీలో శిక్షణ ఇచ్చి యాత్రకు సంసిద్ధుల్ని చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా ముచ్చటించారు. పలు సూచనలు చేశారు. కసి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ ఉండదన్నారు. 'ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల ఎవరెస్టు బేస్ క్యాంప్ అధిరోహణ యాత్ర ఆసక్తిగా ఉంది. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అన్ని విధాలుగా ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది. మీలాంటి వారిని ప్రోత్సహిస్తేనే సమాజంలో మార్పు వస్తుంది. మీలో ఏదైనా సాధించగల శక్తి ఉంది. సవాళ్లను అధిగమించేందుకు ప్రపంచాన్ని జయించండి. అలాంటి వ్యక్తిత్వాన్ని అలవరచుకోవాలి. మిమ్మల్ని చిన్నచూపు చూడాలంటే ఎవరైనా సరే భయపడాలి' అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్య, దివ్యాంగులకు ప్రోత్సాహం, అభ్యసన ఫలితాలపై దృష్టిపెట్టామని మంత్రి తెలిపారు.మా అమ్మానాన్నలు ప్రోత్సహించారునేను పాఠశాలకు కాకుండా ఇంకెక్కడికీ వెళ్లేవాడిని కాను. నా రూపు చూసి అందరూ ఎగతాళి చేసేవారు. నంబూరు వద్ద ఎవరెస్ట్ బేస్ క్యాంప్ సెలక్షన్స్ జరుగుతున్నాయని మా టీచర్ చెప్తే వెళ్లాను. ఎంపికయ్యాను. నువ్వు ఎదగాలని మా తల్లిదండ్రులు ప్రోత్సహించారు. ఈ అవకాశం కల్పించిన మంత్రి లోకేశ్‌గారికి, సమగ్రశిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావుగారికి ధన్యవాదాలు.చేసి చూపిస్తానని చెప్పాఎవరెస్టు శిఖర అధిరోహణకు గండికోటలో శిక్షణ ఇచ్చారు. మొదట్లో మా నాన్న వద్దన్నారు. ఫ్రెండ్స్ కూడా చేయలేవన్నారు. మా అమ్మ మాత్రం వెళ్లాలని పట్టుబట్టింది. నేను చేసి చూపిస్తానని చెప్పా. ఇలాంటి అవకాశం కల్పించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు.మైనస్ డిగ్రీల చలిలో ట్రెక్కింగ్ చేశాం నేను ఇల్లు, కాలేజీ తప్ప ఎక్కడికీ వెళ్లను. తిరుపతిలో సెలక్షన్స్ ఉన్నాయని, నీ కష్టమే నీకు విజయం తీసుకొస్తుందని, ప్రయత్నించమని మా టీచర్లు శ్యామల, రాజశ్వరిగార్లు చెప్పారు. శిక్షణలో లద్దాఖ్‌లో మైనస్ 5డిగ్రీల చలిలో ట్రెక్కింగ్ చేశాం.

# వైసీపీ ఉన్మాదం.. ఉగ్రవాదం కంటే ప్రమాదకరం

**ఎంపీలే ఆత్మాహుతి దళం అని మాట్లాడుతున్నారు**
**అది పార్టీయా..! ఉగ్రవాద ముఠానా..?: మంత్రి పార్థసారథి**



**అమరావతి, ఏప్రిల్ 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అధికారం కోసం, ఆస్తి కోసం కన్నతల్లిని, తోడబుట్టిన చెల్లిని కూడా లెక్క చేయకుండా తన రక్తసంబంధీకులతో శాపనార్థాలు పెట్టించుకునే స్థాయికి జగన్ దిగజారిపోయారని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'వైసీపీ అనుసరిస్తున్న అరాచక విధానాలు, ఆ పార్టీ నాయకుల ఆలోచనా ధోరణిని చూస్తుంటే అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలైన ఆల్‌ఖైదా, ఐఎస్ వంటి వాటికీ, వీరికీ పెద్ద తేడా లేదనిపిస్తోంది' అన్నారు. 'జగన్ రెడ్డి ఏం చెబితే అది చేస్తాం.. అవసరమైతే ఆత్మాహుతి దళంగా మారుతాం... అని మిథున్ రెడ్డి వంటి సీనియర్ ఎంపీ మాట్లాడటం చూస్తుంటే... వైసీపీ ప్రజాస్వామ్య పార్టీనా? లేక ఉగ్రవాద ముఠానా..! అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఉగ్రవాదుల నోట ఆత్మాహుతి దళం అనే మాట వింటాం. కానీ దురదృష్టవశాత్తు ఈ రోజు వైసీపీ ఎంపీలే తాము జగన్ కోసం ఆత్మాహుతి దళాలుగా మారుతామని చెప్పడం వారి ఉన్మాదానికి పరాకాష్ఠ' అని మంత్రి మండిపడ్డారు. నిరంతరం నరుకుతాం, చంపుతాం అని బెదిరించే వారి భాష ఉగ్రవాదుల కంటే ఘోరంగా ఉందని, అందుకే ప్రజలు వైసీపీని ఒక రాజకీయ పార్టీగా కాకుండా గొడ్డలి పార్టీగా చూస్తున్నారని మంత్రి పార్థసారథి అన్నారు.

# ముగిసిన ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశం.. డీలిమిటేషన్‌కు మద్దతు..

**అమరావతి, ఏప్రిల్ 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతల సమావేశం ముగిసింది. మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులకు కలిసికట్టుగా మద్దతు తెలిపాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్రాధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈనెల 17న అన్ని పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిసి అమరావతి వేదికగా మహిళా బిల్లును ప్రత్యక్షంగా వీక్షించే ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే వైసీపీ సహా రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానించాలని కూటమి నేతలు నిర్ణయించారు. ప్రజా ప్రతినిధులతోపాటు మహిళా ప్రముఖుల్ని ఈ వేడుకకు ఆహ్వానించాలని నేతలు తీర్మానించారు.

ఈ బిల్లు లోక్ సభలో ఆమోదం పొందిన వెంటనే అక్కడే మద్దతు తెలుపుతూ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఢిల్లీ పరిణామాలపై కూటమి నేతల మధ్య దాదాపు రెండున్నర గంటలకు పైగా కీలక చర్చలు సాగాయి. పార్లమెంట్ ముందుకు రానున్న నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లుపై ప్రధానంగా చర్చించారు. నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై వివిధ పార్టీలు లేవనెత్తిన సందేహాలపైనా చర్చ జరిగింది. దక్షిణాది రాష్ట్రాల్లో 50 శాతం సీట్ల పెంపు లేదని కొన్ని పార్టీలు చేస్తున్న వాదనలపైనా కేంద్ర పెద్దల నుంచి స్పష్టత తీసుకున్నారు సీఎం చంద్రబాబు. కేంద్ర న్యాయశాఖ మంత్రి, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి సహా మరికొందరితో మాట్లాడి బిల్లుపై వివరణ అడిగారు.

జనాభాతో సంబంధం లేకుండా దక్షిణాదికి రాజకీయంగా నష్టం లేకుండానే బిల్లు రూపొందిందని కేంద్ర పెద్దల నుంచి స్పష్టత తీసుకున్నారు. ప్రోరేటా ప్రకారమే సీట్ల సంఖ్య పెరుగుతుందని సీఎం చంద్రబాబుకు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజ్ చెప్పారు. వారిచ్చిన వివరణపై సీఎం



చంద్రబాబు సహా పవన్, మాధవ్ పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. 50శాతం నియోజకవర్గాల సీట్ల పెంపుపై దక్షిణాదికి ఎలాంటి నష్టం లేదని, దీనిని రాజకీయంగా కలిసికట్టుగా స్వాగతించాలని చంద్రబాబు, పవన్ కల్యాణ్, మాధవ్ నిర్ణయించారు. ఈ సందర్భంగా కొన్ని పార్టీలు చేసేది అనవసర దుష్ప్రచారమని నిర్ధారించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా చేపట్టాల్సిన కార్యక్రమాలపైనా నేతలు కూలంకషంగా చర్చించారు. జిల్లా, నియోజకవర్గాల స్థాయిలోనూ భారీఎత్తున కార్యక్రమాలు చేపట్టి మహిళలు, ప్రధానికి ధన్యవాదాలు తెలపాలని నిర్ణయించారు. బిల్లు పెట్టే రోజు అన్ని నియోజకవర్గాల్లోనూ లైవ్ స్ట్రీమింగ్‌లు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# మహిళా రిజర్వేషన్లపై కేంద్రం తీరును తప్పుబట్టిన రాహుల్ గాంధీ




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మహిళా రిజర్వేషన్లపై కేంద్రం తీరును రాహుల్ గాంధీ తప్పుబట్టారు. కేంద్రం ప్రతిపాదిస్తున్న సవరణ కేవలం అధికారం కోసమేనని అన్నారు. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ బేషరతుగా మద్దతు ఇస్తుందని తేల్చి చెప్పారు. బుధవారం బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. కుల గణన లేకుండా మహిళా రిజర్వేషన్ల అమలులో పారదర్శకత ఉండదని అభిప్రాయపడ్డారు. చిన్న రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడటమే తమ లక్ష్యమన్నారు. నియోజకవర్గాల పునర్విభజన పేరుతో కుట్ర జరుగుతోందన్నారు. కుల గణన డేటాను విస్మరించడం అంటే బీసీ, ఎస్సీ, ఎస్టీల వాటాను దొంగిలించడమేనని అన్నారు. దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలకు అన్యాయం జరిగితే సహించబోమని హెచ్చరించారు. కాంగ్రెస్ ఎంపీ జైరామ్ రమేష్ మాట్లాడుతూ.. 'మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇస్తున్నాం. మహిళా రిజర్వేషన్లను 2023లోనే అమలు చేయమని కోరాం. మా విజ్ఞప్తిని ఏమాత్రం కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో ఓటమి నిర్ధారణ కావడంతో, అర్ధాంతరంగా ఈ బిల్లును ప్రవేశపెట్టాలని అధికార బీజేపి భావిస్తోంది. డీ లిమిటేషన్ ద్వారా నార్త్, ఈస్ట్, సౌత్, చిన్న రాష్ట్రాలకు నష్టం జరుగుతుంది. లోక్‌సభ 543 స్థానాల్లోనే మహిళా రిజర్వేషన్లు కల్పించాలి. నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వ్యతిరేకిస్తాము' అని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. 'మహిళా రిజర్వేషన్లకు మేము వ్యతిరేకం కాదు. ప్రభుత్వం తెచ్చిన విధానమే తప్పు. రాజకీయ లబ్ధి కోసమే మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్రం తెరపైకి తెచ్చింది. నియోజకవర్గాల పునర్విభజన పేరుతో ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. అస్సాం, జమ్మూ కాశ్మీర్‌లో జరిగినట్లే నియోజకవర్గాల విభజనలో అవకతవకలకు కేంద్రం యత్నిస్తోంది. మహిళా రిజర్వేషన్ల అమలులో జాప్యం చేయడానికే కేంద్రం సాకులు వెతుకుతోంది. ప్రభుత్వ వైఖరికి నిరసనగా విపక్షాలన్నీ ఐక్యంగా పోరాడతాయి' అని అన్నారు.

# ఆందోళనకరంగా టీమిండియా మాజీ క్రికెటర్ ఆరోగ్యం.. బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం!

**ఇంటర్నెట్ డెస్క్:** భారత క్రికెట్‌లో అగ్రశేణి బ్యాటర్‌గా వెలుగొందిన వినోద్ కాంబ్లీ ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా మారింది. మెదడులో క్లాట్ ఏర్పడటంతో భవిష్యత్తులో బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదముందని వైద్యులు తెలిపారు. ఈ విషయాన్ని కాంబ్లీ స్నేహితుడు మార్కస్ కౌటో ధ్రువీకరించారు. ప్రస్తుతం కాంబ్లీ కోలుకుంటున్నప్పటికీ పూర్తిగా ఆరోగ్యవంతుడిగా లేడని వెల్లడించారు. 90వ దశకంలో భారత జట్టులోకి అడుగుపెట్టిన వినోద్ కాంబ్లీపై భారీ అంచనాలు ఉండేవి. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌కు అతడు బాల్యమిత్రుడు.గతేడాది కిడ్నీ సంబంధిత ఇన్ఫెక్షన్, కండరాల నొప్పులతో థానేలోని ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకుంటున్నాడు. అప్పట్లో అతడి ఆరోగ్యంపై పెద్ద చర్చ జరిగింది. సునీల్ గావస్కర్, కపిల్ దేవ్ వంటి దిగ్గజ ప్లేయర్లు కాంబ్లీకి ఆర్థిక సాయం కూడా చేశారు. తాజాగా కాంబ్లీ స్నేహితుడు చేసిన వ్యాఖ్యలు కూడా చర్చనీయాంశమయ్యాయి. 'కాంబ్లీకి మెదడులో క్లాట్ ఏర్పడింది. అది తొలగించడం సాధ్యం కాలేదు. వైద్యుల చెప్పినదాని ప్రకారం అతడికి భవిష్యత్తులో బ్రెయిన్ స్ట్రోక్ కూడా రావచ్చు. ఆయన జ్ఞాపకశక్తి కూడా సరిగ్గా లేదు. చాలా విషయాలు ఆయన మర్చిపోయాడు. కాంబ్లీ ప్రస్తుతం మద్యం పూర్తిగా మానేశాడు. కానీ అప్పుడప్పుడు సిగరెట్ కోసం ఇతరులను అడుగుతూ ఉంటాడు. ఆయన సమస్య




అంతా మెదడులోనే ఉంది' అని కాంబ్లీ స్నేహితుడు వివరించాడు. వినోద్ కాంబ్లీ భారత్ తరఫున 104 వన్డేలు, 17 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. చెడు వ్యసనాల కారణంగా పీక్ స్టేజీలో ఉన్న అతడి కెరీర్.. అనూహ్యంగా దిగజారిపోయింది. మద్యం, ధూమపానం మితిమీరి తీసుకోవడం వల్లే ఆయన అనారోగ్యం పాలయ్యారని పలు నివేదికలు వెల్లడించిన సంగతి తెలిసిందే.

# అమెరికా దిగ్బంధనాన్ని ఎత్తివేయకపోతే.. గల్ఫ్ వాణిజ్యాన్ని స్థంభింపచేస్తాం: ఇరాన్




ఇరాన్ ఓడరేవులపై అమెరికా తన దిగ్బంధనాన్ని కొనసాగిస్తే గల్ఫ్ ప్రాంతంలో పూర్తిగా వాణిజ్యాన్ని స్థంభింపచేస్తామని ఇరాన్ హెచ్చరించింది. పర్షియన్ గల్ఫ్ ప్రాంతం, ఒమన్ సముద్రం, ఎర్ర సముద్రం అంతటా ఎగుమతులు, దిగుమతులను పూర్తిగా నిలిపివేస్తామని ఇరాన్ సంయుక్త సైనిక దళాల కమాండర్ హెచ్చరించినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా ప్రకటించింది. తన జాతీయ సార్వభౌమత్వాన్ని, ప్రయోజనాలను కాపాడుకోవడానికి ఇరాన్ బలంగా వ్యవహరిస్తుందని పేర్కొంది ఫిబ్రవరిలో ఇజ్రాయెల్, అమెరికా దాడులు ప్రారంభించిన తర్వాత హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. ఇస్లామాబాద్‌లో జరిగిన శాంతి చర్చలు విఫలం కావడంతో ఇరాన్ ఓడరేవులను సోమవారం నుంచి అమెరికా దిగ్బంధించింది. ఇరాన్ ఓడరేవుల్లోకి ప్రవేశించడానికి, బయటకు వెళ్లడానికి ప్రయత్నిస్తున్న నౌకలను అమెరికా అడ్డుకుంటోంది. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఇరాన్ ఎగుమతులు, దిగుమతులు నిలిచిపోయాయిఅమెరికా తన నావికా దిగ్బంధనాన్ని ఎత్తివేయకపోతే గల్ఫ్ ప్రాంతంలో వాణిజ్యాన్ని పూర్తిగా స్థంభించేస్తామని ఇరాన్ తాజాగా హెచ్చరించింది అమెరికా చర్యలు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తున్నట్టు ఉన్నాయని పేర్కొంది. కాగా, ఈ వారంలోనే ఇస్లామాబాద్ వేదికగా ఇరాన్, అమెరికా ప్రతినిధుల మధ్య రెండో దఫా శాంతి చర్చలు మొదలు కాబోతున్నాయి. హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరవడం అనేది ఈ చర్చలో కీలకం కానుంది.

క్రైమ్ కౌంటర్
విజయవాడ

## హెల్మెట్ లేని ప్రయాణంపై ద్విచక్ర వాహనదారులకు దిశా నిర్దేశించిన ట్రాఫిక్ పోలీసులు..

### వెహికల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీస్..





**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 15(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో రింగ్ సెంటర్ వద్ద జిల్లా పోలీస్ శాఖ ఆదేశాల మేరకు, ట్రాఫిక్, డిసిపి, షరీనా బేగం, ఆదేశాల మేరకు ట్రాఫిక్, ఆర్ ఐ, కృష్ణ,ఆధ్వర్యంలో ఆర్.ఎస్ ఐ నరేష్, లా అండ్ ఆర్డర్ ఇబ్రహీంపట్నం, టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ రవి వర్మ, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి ప్రాణ నష్టం జరగకూడదని ద్విచక్ర వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఆర్ ఐ, కె కృష్ణ మాట్లాడుతూ వాహనాలు,నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ పెట్టుకొని క్లిప్పు పెట్టుకోవాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని వాహనాలు నడిపేటప్పుడు వాహనంపై అనుమతికి మించి ప్రయాణం చేయకూడదనిలైసెన్సులు తప్పనిసరిగా తీసుకోవాలని లైసెన్సులు లేకపోతే భారీగా జరిమానా విధిస్తామని పోలీస్ శాఖ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని పాటించకపోతే కఠినమైన చర్యలు తీసుకుంటామని వాహనదారులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ సిబ్బంది ద్విచక్ర వాహనదారులు పాదచారులు తదితరులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ మరియు సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు..



**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం,ఏప్రిల్ 15(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** కొండపల్లి స్కూల్లో ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్.వి. రాజశేఖర్ బాబు, ఐపీఎస్ ఆదేశాల మేరకు, సర్కిల్ ఇన్స్పెక్టర్, సుబ్రహ్మణ్యం, పర్యవేక్షణలో కొండపల్లి డి,ఏ,వి,స్కూల్ నందు ఇబ్రహీంపట్నం, సెయింట్ జేవియర్ స్కూల్ నందు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఇబ్రహీంపట్నం, టౌన్ సెక్టార్,సబ్ ఇన్స్పెక్టర్, రవి వర్మ, కొండపల్లి సెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్, చక్రధర్ రావు, అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ రవి వర్మ మాట్లాడుతూ,ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ క్రైమ్, డ్రగ్స్ మరియు మహిళలపై జరిగే నేరాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థి, విద్యార్థినిలకు, ముఖ్యంగా సైబర్ క్రైమ్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్‌ను నమ్మకూడదని, ఎవరికి కూడా ఓటీపీ వివరాలు చెప్పవద్దని, "డిజిటల్ అరెస్ట్" అనే పేరుతో వచ్చే మోసపూరిత కాల్స్‌కు భయపడవద్దని సూచించారు. అలాగే సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో తెలియని లింకులు, ట్రేడింగ్ యాప్‌లు వంటి వాటిపై క్లిక్ చేయడం ద్వారా డబ్బులు కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు,అవగాహన కల్పించారు.అదేవిధంగా ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపివేయకుండా, అందరూ బాధ్యతతో వ్యవహరించాలని తెలియపరిచారు.

ట్రాఫిక్‌కు అడ్డంకులు కలిగించవద్దని సూచించారు.ప్రతి విద్యార్థిని విద్యార్థులు తమ తల్లిదండ్రులకు హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ రూల్స్ గురించి మీ తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి ఒక్కరం కూడా బాధ్యతగా వహించాలని ఈ సందర్భంగా సూచించారు. పోలీసు వారి ఆంక్షలు అతిక్రమించే వారిపై

చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థినిలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## సీహెచ్‌వోలకు రాత్రి 8 గంటల ముఖహాజరు రద్దు

**ఏప్రిల్ 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైద్య, ఆరోగ్యశాఖలో రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు(సీహెచ్‌వో) ప్రభుత్వం శుభవార్త చెప్పింది. చాలా కాలంగా వివాదాస్పదంగా మారిన రాత్రి 8గంటల ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్(ఎఫ్ఆర్ఎస్) హాజరు విధానాన్ని రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. రాత్రి 8 గంటలకు ముఖ గుర్తింపు హాజరు వేసే అంశంపై ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లలో పనిచేస్తున్న సీహెచ్‌వోలు సుదీర్ఘకాలంగా పోరాటం చేస్తున్నారు. ఎన్‌హెచ్ఎం కింద రాష్ట్రంలో పనిచేస్తున్న మొత్తం 10,345మంది సీహెచ్‌వోలలో దాదాపు 8,500మంది మహిళలే ఉన్నారు. గ్రామీణ, దూర ప్రాంతాల్లో విధులు నిర్వర్తిస్తున్న వీరికి రాత్రి 8గంటల సమయంలో ఎఫ్ఆర్ఎస్ హాజరు విధానం భారంగా మారింది. రాత్రివేళల్లో హెల్త్ సెంటర్లకు వెళ్లాల్సి రావడం, మార్గమధ్యంలో భద్రతా సమస్యలు, నెట్‌వర్క్ లోపాలు వంటివి ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. పలు సందర్భాల్లో హాజరు నమోదు చేయలేకపోవడంతో జీతాలపై ప్రభావం పడినట్లు సీహెచ్‌వోలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై జిల్లా కేంద్రాల వద్ద నిరసనలు, ఉన్నతాధికారులకు వినతిపత్రాలు, సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు ఇలా అనేక మార్గాల్లో తమ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో రాత్రి వేళ ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ



మేరకు వైద్య, ఆరోగ్య శాఖ తాజాగా ఉత్తర్వులు ఇచ్చింది. సీహెచ్‌వోలకు రాత్రి 8 గంటల ఎఫ్ఆర్ఎస్ హాజరు తప్పనిసరి కాదని స్పష్టం చేసింది. సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. కాగా, ఈ నిర్ణయంపై ఏపీ ఎంసీఏ రాష్ట్ర అధ్యక్షుడు నిరంజన్, కార్యదర్శి సందీప్ తదితరులు సంతోషం వ్యక్తం చేశారు.

## 25 క్రస్ట్ గేట్ల ఏర్పాటు పూర్తి.. మే నెలాఖరులోగా మొత్తం అమరిక



### పనులను పరిశీలించిన కన్నయ్యనాయుడు

### శరవేగంగా తుంగభద్ర గేట్ల ఏర్పాటు

**ఏప్రిల్ 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కర్నూలు, బళ్లారి గాంధీనగర్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల ప్రాణాధారమైన తుంగభద్ర డ్యాం నూతన క్రస్ట్ గేట్ల ఏర్పాటు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఏపీ జలవనరుల శాఖ (మెకానికల్ విభాగం) సలహాదారుడు, గేట్ల నిపుణుడు ఎన్.కన్నయ్యనాయుడు సోమ, మంగళవారాల్లో గేట్ల ఏర్పాటు పనులను పరిశీలించారు. టీబీపీ బోర్డు ఎస్ఈ నారాయణనాయక్, బోర్డు ఇంజనీర్ల పర్యవేక్షణలో గుజరాత్‌కు చెందిన హార్డ్‌వేర్ టూల్స్ సంస్థ క్రస్ట్‌గేట్లు తయారీ(ఫ్యాబ్రికేషన్), అమర్చడం (ఎరక్షన్) పనులు చేపట్టింది. గత డిసెంబరు 6న గేట్ల ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టి కేవలం 129 రోజుల్లో 25 గేట్లు పూర్తిగా ఏర్పాటు చేయడమే కాకుండా 22 గేట్లు ట్రైల్‌రన్ కూడా పూర్తి చేశారు. మిగిలిన ఐదు గేట్ల పనులు వివిధ దశల్లో ఉన్నాయి. కన్నయ్య నాయుడు ప్రతిగేటును క్షుణంగా పరిశీలించి, టీబీపీ బోర్డు ఇంజనీర్లకు కీలక సూచనలు చేశారు. ఈయన వెంట ఏపీ వర్క్‌షాప్ సలహాదారు మెకానికల్ ఇంజనీరు కృష్ణారావు, టీబీపీ బోర్డు సెక్రెటరీ ఓఆర్కే రెడ్డి, కర్ణాటక రాష్ట్రం మునిరాబాద్ సీఈ మలిగవాడ, బోర్డు ఎస్ఈ నారాయణ నాయక్, డ్యాం ఈఈ చంద్రశేఖర్ ఉన్నారు. ఈ సందర్భంగా కన్నయ్యనాయుడు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ప్రత్యేక కృషి, కర్ణాటక ప్రభుత్వ సహకారం, రైతుల త్యాగం వల్లే రికార్డు స్థాయిలో గేట్ల ఏర్పాటు సాధ్యమవుతోందని చెప్పారు. మే 15లోగా మొత్తం గేట్ల ఏర్పాటు పూర్తవుతుందని, ఏమైనా చిన్నచిన్న పనులు మిగిలితే ఆ నెలాఖరులోగా పూర్తి చేస్తామని చెప్పారు.

## పోలీసులను ఎలా వాడుకున్నారో గుర్తు లేదా సజ్జల?: ఎమ్మెల్సీ కంచర్ల



**ఏప్రిల్ 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** చిత్తూరు: ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుపై వివాదాస్పద పోస్టులు పెట్టిన వైసీపీ నేతలు పూడి శ్రీహరి, గిరీశ్ కుమార్ రెడ్డిని కుప్పం పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల పూడి శ్రీహరిని అరెస్టు చేయగా.. నేడు గిరీశ్ కుమార్ రెడ్డిని కుప్పం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి అరెస్టులను వైసీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అక్రమ అరెస్టులుగా అభివర్ణించారు. కుట్రపూరిత కేసులు పెట్టారని ఆరోపణలు గుప్పించారు.సజ్జల వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సజ్జల మాటలు దెయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉన్నాయన్నారు. అక్రమ కేసులు పెట్టారని రాద్ధాంతం చేస్తున్నారని సజ్జలపై మండిపడ్డారు. ఈ సందర్భంగా వైసీపీ గత ఐదేళ్ల పాలనను గుర్తు చేశారు. వైసీపీ హయాంలో టీడీపీ నేతలపై ఎన్ని అక్రమ కేసులు నమోదు చేశారో గుర్తు లేదా? అని ప్రశ్నించారు. శాంతియుతంగా రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేసుకోవాలనుకున్నా నిర్బంధించి.. అక్రమ కేసులతో జైలుకు పంపిన విషయం గుర్తు లేదా? అని మండిపడ్డారు. ఆనాడు పోలీసులను వైసీపీ ఏ విధంగా వాడుకుందో మర్చిపోయారా? అంటూ ఎమ్మెల్సీ కంచర్ల ధ్వజమెత్తారు. ఒక్క కుప్పం నియోజకవర్గంలోనే వేల కేసులు తమపై పెట్టారని.. ఆ కేసుల్లో ఇప్పటికీ జైళ్ల చుట్టూ తిరుగుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ తరహాలో వెళ్లకూడదని టీడీపీ అధినేత చంద్రబాబు తమకు పదేపదే ఆదేశాలు ఇస్తున్నారని ఎమ్మెల్సీ చెప్పుకొచ్చారు. వైసీపీ విధానాలనే కూటమి ప్రభుత్వం అనుసరించి ఉంటే పరిస్థితి వేరే విధంగా ఉండేదని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ హెచ్చరించారు.

## నారీ శక్తి వందన్' బిల్లు.. ఢిల్లీకి మహిళా మంత్రులు



**విశాఖపట్నం, ఏప్రిల్ 15:** మహిళా బిల్లును(నారీ శక్తి వందన్ అధినియమ్) పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో హోం మంత్రి వంగలపూడి అనిత ఈరోజు(బుధవారం) ఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఏప్రిల్ 16, 17, 18 తేదీల్లో జరిగే ప్రత్యేక సమావేశాల్లో మహిళా బిల్లు ప్రవేశం, చర్చను వీక్షించేందుకు హోం మంత్రి అనితతో పాటు మహిళా మంత్రులు సవిత, సంధ్యారాణి సహా పలువురు మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఢిల్లీకి వెళ్లనున్నారు. చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై హోం మంత్రి హర్షం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు అనిత పేర్కొన్నారు. బిల్లుపై చర్చ అనంతరం ఏప్రిల్ 18న ప్రధానమంత్రి నరేంద్ర మోదీని, ఇతర కేంద్ర మంత్రులను కలిసి ధన్యవాదాలు తెలియజేయనున్నారు మహిళా నేతలు.

## మంచి గాలి కోసం..



**ఏప్రిల్ 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఇంటర్నెట్ డెస్క్: విజయవాడ నగరంలో వాయు కాలుష్యంపై పీసీబీ చాలా కాలంగా ఆందోళన వ్యక్తం చేస్తోంది. గాలి నాణ్యతను పెంచడం కోసం వీసీఎం మిస్ట్ స్ప్రేయింగ్ మెషీన్లను రంగంలోకి దించింది. ప్రధాన రహదారులపై నీటిని చిమ్ముతోంది. గాలిలోకి నీటి తుంపర్లను వెదజల్లుతోంది. మొక్కలపై దుమ్ము ధూళిని వదిలిస్తోంది. ఒక్కోటి రూ.30 లక్షల ఖరీదు చేసే ఈ వాహనాలను వైసీపీ హయాంలోనే సమకూర్చుకున్నా మూలనపడేశారు. 'ఆంధ్రజ్యోతి' వీటిపై ప్రత్యేక కథనాన్ని రాసింది. ప్రత్యేక అధికారి లక్ష్మీశ ఆదేశాల మేరకు మొత్తం ఆరు సీఎన్‌జీ వాహనాలూ రోడ్డుపైకి వచ్చాయి. గాలి నాణ్యతే కాదు... ఈ మండు వేసవిలో ద్విచక్ర వాహనదారులకు అంతో ఇంతో ఈ వాహనాల వల్ల వేడి నుంచి ఉపశమనం కలుగుతోంది.

# క్రైం కౌంటర్ సినిమా





## ఇప్పటికీ పశ్చాత్తాపపడుతున్న టాలీవుడ్ సీనియర్ హీరోయిన్

పరిశ్రమలోకి అడుగుపెట్టిన కొత్తలో తాను ఎదుర్కొన్న సవాళ్లను గుర్తు చేసుకుంటూ ఆమె కొన్ని ఆసక్తికరమైన ముచ్చట్లు పంచుకున్నారు. అప్పట్లో ఎయిర్‌పోర్ట్ నుండి బయటకు వచ్చే హీరోయిన్లపైనే అందరి ఫోకస్ ఉండేదని ఆ సమయంలో మనం ఎలా కనిపిస్తాం అనే దానిని బట్టే ఎదుటివారు మన స్థాయిని అంచనా వేస్తారని ఆమె తెలిపారు. అప్పటి టాప్ హీరోయిన్లు అందరూ భారీ బ్యాగులను భుజానికి తగిలించుకుని కనిపించేవారని దాంతో తాను కూడా ఒక ఎయిర్‌పోర్ట్ లుక్ ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు.తన దగ్గర ఉన్న సంపదను చూపించాలనే తాపత్రయంతో అప్పట్లో దాదాపు ఒక లక్షా డెబ్బై వేల రూపాయలు ఖర్చు చేసి లూయిస్ విట్టన్ టోట్ బ్యాగ్ కొనుగోలు చేశారట. ఇప్పుడు వెనక్కి తిరిగి చూసుకుంటే ఆ డబ్బుతో గోల్డ్ బిస్కెట్ కొనుక్కుంటే బాగుండేదని ఆమె అభిప్రాయపడ్డారు. బాలీవుడ్ వాతావరణానికి తగినట్లుగా కనిపించకపోతే ఎక్కడ వెనకబడిపోతామో అన్న భయం సెలబ్రిటీలను వెంటాడుతుందని ఆమె పంచుకున్న విషయాలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి.

టాలీవుడ్?లోనూ రాణించి..

రాజమండ్రికి చెందిన సమీరా రెడ్డి తెలుగు చిత్ర పరిశ్రమలో కూడా తనదైన ముద్ర వేశారు. జూనియర్ ఎన్టీఆర్ సరసన నటించి అందరినీ మెప్పించిన ఈమె ఆ తర్వాత మెగాస్టార్ చిరంజీవి ఇంకా ఇతర అగ్ర హీరోలతో కలిసి పనిచేశారు. తెలుగులో ఆశించిన స్థాయిలో విజయాలు దక్కకపోవడంతో పూర్తిగా హిందీ చిత్రాలకే పరిమితం అయ్యారు. తమిళం, మలయాళం ఇంకా కన్నడ భాషల్లోనూ నటించి మెప్పించిన ఈ తార వివాహం తర్వాత పరిశ్రమకు దూరంగా ఉంటున్నారు. ప్రస్తుతం తన నివాసాన్ని గోవాకు మార్చినప్పటి నుండి తన జీవనశైలిలో భారీ మార్పులు వచ్చాయని ఆమె తెలిపారు. ఫాస్ట్ ఫ్యాషన్‌ను పక్కనపెట్టి ఆర్గానిక్ దుస్తులకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆమె వెల్లడించారు.మనశ్శాంతి ముఖ్యం..

పాతకాలపు ఆడంబరాలను వదిలేసి ఇప్పుడు తన దగ్గర ఉన్న పాత దుస్తులనే రకరకాలుగా కలిపి ధరిస్తున్నానని ఆమె చెప్పారు. తన దగ్గర ఎంతో హుందాగా కనిపించే బట్టలు ఉన్నా ఇప్పుడు వాటిని పెద్దగా ముట్టుకోవడం లేదని పేర్కొన్నారు. బాహ్య సౌందర్యం కంటే మనశ్శాంతి ముఖ్యమని గుర్తించిన ఈమె ప్రస్తుతం సోషల్ మీడియాలో ఫిట్‌నెస్ ఇంకా వెయిట్ లాస్ విషయాలను అభిమానులతో పంచుకుంటున్నారు. కేవలం బ్రాండెడ్ వస్తువుల వెనుక పరిగెత్తడం వల్ల మానసిక ఒత్తిడి పెరుగుతుందే తప్ప నిజమైన సంతోషం లభించదని ఆమె మాటలు స్పష్టం చేస్తున్నాయి. గ్లామర్ ఫీల్డ్ లో ఉంటూనే సహజమైన జీవనశైలిని అలవర్చుకున్న ఈ నటి ప్రయాణం ఎంతో మందికి స్ఫూర్తినిస్తోంది.



## జస్ట్ 10 నిమిషాల్లోనే సూపర్‌ఫుడ్.. ఇక ఏ టిఫిన్ అక్కర్లేదు..




ఆరోగ్యకరమైన మల్టీ గ్రైన్ జావా లేదా అంబలి అనేది సంప్రదాయమైన, పోషక విలువలు పుష్కలంగా ఉన్న పానీయం.. రోజువారీ ఆహారంలో దీనిని చేర్చుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలను, ముఖ్యంగా ఇనుము, కాల్షియంను అందించవచ్చు. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు అందరికీ ఎంతో మేలు చేసే ఈ జావను ఇంట్లోనే సులభంగా తయారుచేసుకోవచ్చు. దీంతో పాటు.. ఎండాకాలం ఈ జావ శరీరాన్ని చల్లగా ఉండేలా చేస్తుంది. అద్భుతమైన విటమిన్లు, ఖనిజాలు కలిగిన ఈ రెసిపీని ఇంట్లో జస్ట్ 10 నిమిషాల్లో తయారు చేసుకోవచ్చు.. దీని తయారీలో రెండు ప్రధాన దశలు ఉంటాయి..మల్టీ గ్రైన్ పిండి తయారీ, జావా తయారీ.

మల్టీ గ్రైన్ పిండిని తయారుచేయడానికి, ముందుగా నాణ్యమైన ధాన్యాలను ఎంచుకోవాలి. ఈ మిశ్రమంలో రాగులు 1 ఎస్త్ర, సజ్జలు 1/4 ఎస్త్ర, ఓట్స్ 100 గ్రాములు, జొన్నలు 1/4 ఎస్త్ర, బార్లీ 1/4 ఎస్త్ర వంటి వాటిని ఉపయోగించవచ్చు. ఈ ధాన్యాలన్నీ విడివిడిగా తీసుకోవాలి. ప్రతి ధాన్యాన్ని ఒక డ్రై పాన్ లో వేసి, అది కమ్మటి వాసన వచ్చేవరకు, సుమారు ఐదు నుండి ఏడు నిమిషాల పాటు తక్కువ మంటపై వేయించుకోవాలి. వేయించిన తర్వాత, వాటిని పూర్తిగా చల్లారనివ్వాలి. తరువాత, ఈ వేయించిన ధాన్యాలను మిల్లులో లేదా ఇంట్లో గ్రైండర్ ఉపయోగించి మెత్తటి పొడిలాగా తయారు చేసుకోవాలి. ఈ పొడిని గాలి చొరబడని డబ్బాలో నిల్వ చేసుకోవచ్చు. ఇది చాలా రోజుల వరకు తాజాగా ఉంటుంది. ఈ పిండిని ఒకసారి సిద్ధం చేసుకుంటే, జావాను ఎప్పుడంటే అప్పుడు సులభంగా తయారు చేసుకోవచ్చు.

జావా తయారీ కోసం, ముందుగా స్టవ్ వెలిగించి, ఒక మూకుడు లేదా గిన్నెను పెట్టి, అందులో తగినంత నీటిని వేసుకోవాలి. ఉదాహరణకు, మూడు కప్పుల జావ కోసం, మూడు కప్పుల నీటిని తీసుకోవచ్చు. నీరు బాగా మరుగుతున్నప్పుడు, మరో కప్పులో మూడు స్పూన్ల మల్టీ గ్రైన్ పిండిని తీసుకుని, కొద్దిగా నీటిని కలిపి ఉండలు లేకుండా మెత్తటి పేస్ట్ లాగా తయారు చేసుకోవాలి. ఈ విధంగా పేస్ట్ తయారు చేసుకోవడం వల్ల జావా వండేటప్పుడు ఉండలు కట్టకుండా ఉంటుంది.నీరు మరుగుతున్నప్పుడు, దానికి రుచికి సరిపడినంత ఉప్పును చేర్చాలి. ఆ తర్వాత, ముందుగా సిద్ధం చేసుకున్న మల్టీ గ్రైన్ పిండి పేస్ట్‌ను మరుగుతున్న నీటిలో నెమ్మదిగా కలుపుతూ ఉండాలి. దీన్ని సుమారు పది నిమిషాల పాటు చిన్న మంటపై బాగా మరిగించాలి. ఈ పది నిమిషాల మరుగుదల వల్ల ధాన్యాలు చక్కగా ఉడికి, జావా చిక్కబడి, మంచి రుచి వస్తుంది. ఉడికిన తర్వాత స్టవ్ ఆపి, జావాను చల్లారనివ్వాలి. జావా చల్లారే సమయంలో, గరిటెతో అప్పుడప్పుడు తిప్పుతూ ఉండాలి. ఇలా చేయడం వల్ల పైన మీగడ కట్టకుండా జావా ఏకరీతిగా ఉంటుంది. జావా పూర్తిగా చల్లారిన తర్వాత, ఒక గ్లాస్ తాజా మజ్జిగను కలుపుకోవాలి. మజ్జిగ కలపడం వల్ల జావా రుచి మరింత పెరుగుతుంది. వేసవిలో శరీరానికి చలువ చేస్తుంది. ఇలా తయారుచేసుకున్న మల్టీ గ్రైన్ జావా ఎంతో ఆరోగ్యకరమైనది, పోషకమైనది.. రుచికరమైనది. ఇది శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. దీర్ఘకాలిక ఆరోగ్యానికి దోహదపడుతుంది.

## వేసవిలో వంటకాలు తాజాగా ఉండాలంటే ఈ జాగ్రత్తలు తీసుకోండి



సాధారణంగా వేసవి కాలంలో వాతావరణంలోని వేడి వల్ల ఆహారంలోని కొవ్వులు విచ్ఛిన్నమై దుర్వాసన వస్తుంటాయి. ముఖ్యంగా పాలు, పప్పులు ఇంకా మాంసం వంటి ప్రోటీన్ అధికంగా ఉండే పదార్థాలపై బ్యాక్టీరియా ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుంది. ఆహారాన్ని ఎక్కువ సేపు బయట ఉంచి ఆ తర్వాత ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల కూడా అది త్వరగా పాడవుతుంది. అందుకే రిఫ్రిజిరేటర్ ఉష్ణోగ్రతను ఎప్పుడూ 1 నుండి 4 డిగ్రీల సెల్సియస్ వద్ద ఉండేలా చూసుకోవాలి. వండిన ఆహారాన్ని రెండు గంటలలోపు ఫ్రిజ్‌లో పెట్టడం మంచిది. అయితే వేడి వేడి పదార్థాలను నేరుగా ఫ్రిజ్‌లో పెట్టకుండా గది ఉష్ణోగ్రతకు వచ్చే వరకు చల్లారనివ్వాలి. లేదంటే ఫ్రిజ్ లోపల ఉష్ణోగ్రత పెరిగి ఇతర వస్తువులు కూడా పాడయ్యే అవకాశం ఉంది.

ఫ్రిజ్?లో వద్దు..

చాలామంది చేసే పొరపాటు ఏంటంటే.. బంగాళాదుంపలు, ఉల్లిపాయలు ఇంకా వెల్లుల్లిని ఫ్రిజ్‌లో పెట్టడం. నిజానికి వీటిని ఫ్రిజ్‌లో పెడితే తేమ వల్ల అవి త్వరగా కుళ్ళిపోతాయి. వీటిని ఎప్పుడూ గాలి తగిలే పొడి ప్రదేశంలోనే నిల్వ చేయాలి. అలాగే ఫ్రిజ్‌ను వారానికి ఒకసారి శుభ్రం చేసుకోవడం చాలా అవసరం. మురికిగా ఉన్న ఫ్రిజ్ బ్యాక్టీరియా వృద్ధికి కేంద్రంగా మారుతుంది. ఆహారాన్ని నిల్వ చేసేటప్పుడు ఎప్పుడూ గాలి చొరబడని డబ్బాలను మాత్రమే వాడాలి. పాత ఆహార పదార్థాలను కొత్తగా వండిన వాటితో కలపడం వల్ల కూడా ఇన్ఫెక్షన్లు త్వరగా వ్యాపిస్తాయి. కాబట్టి తాజాగా ఉన్నవాటిని విడిగా ఉంచడమే క్షేమం.

పండ్లు ఇంకా కూరగాయల విషయంలో మరిన్ని జాగ్రత్తలు అవసరం. ఆకుకూరలను కడిగి బాగా ఆరబెట్టిన తర్వాత పేపర్ టవల్‌లో చుట్టి నిల్వ చేస్తే ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి. కోసిన పండ్లను వెంటనే తినేయాలి లేదా గాలి చొరబడని డబ్బాలో పెట్టి ఫ్రిజ్‌లో ఉంచాలి. ఇక మాంసాహారం విషయానికి వస్తే మాంసం, చేపలు ఇంకా గుడ్లను ఇతర వంటకాలతో కలవకుండా విడివిడిగా భద్రపరచాలి. వేసవిలో వండని మాంసం నుండి వెలువడే బ్యాక్టీరియా వండిన పదార్థాలకు సోకకుండా చూసుకోవడం అత్యంత కీలకం. ఇది ఆహారం కలుషితం కాకుండా కాపాడుతుంది.పదేపదే వేడి చేయొద్దు..

ఆహారాన్ని పదేపదే వేడి చేసే అలవాటును మానుకోవాలి. ఒకటి కంటే ఎక్కువసార్లు వేడి చేయడం వల్ల ఆహారం యొక్క నాణ్యత ఇంకా భద్రత రెండూ దెబ్బతింటాయి. వంట చేయడానికి ఇంకా వడ్డించడానికి ఎప్పుడూ శుభ్రమైన పాత్రలను మాత్రమే వాడాలి. చేతులు కూడా శుభ్రంగా కడుక్కోవడం వల్ల బ్యాక్టీరియా వ్యాప్తిని అరికట్టవచ్చు. వేసవిలో ఆహారం పట్ల తీసుకునే ఇటువంటి చిన్న చిన్న జాగ్రత్తలు మనల్ని పెద్ద ఆరోగ్య సమస్యల నుండి రక్షిస్తాయి. ప్రకృతి సిద్ధంగా లభించే ఆహారాన్ని పద్ధతి ప్రకారం నిల్వ చేసి తీసుకోవడం ద్వారా ఈ వేసవిని ఆరోగ్యంగా గడపవచ్చు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని గుర్తించి మెలిగితే ఎటువంటి ఇబ్బందులు ఎదురుకావు.

## ముంబై ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్..
## రోహిత్ శర్మ గాయంపై వీడిన ఉత్కంఠ

ఐపీఎల్ 2026 సీజన్‌లో వరుస ఓటములతో సతమతమవుతున్న ముంబై ఇండియన్స్ అభిమానులకు ఊరటనిచ్చే వార్త అందింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో జరిగిన మ్యాచ్‌లో గాయపడిన స్టార్ ఓపెనర్, హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ గాయంపై తాజా అప్‌డేట్ వచ్చేసింది. మైదానంలో రోహిత్ పడుతున్న ఇబ్బంది చూసి అతను ఈ సీజన్ మొత్తానికి దూరమవుతాడేమో అని భయపడిన ఫ్యాన్స్‌కు మెడికల్ రిపోర్ట్స్ భారీ ఊరటనిచ్చాయి. ఆర్‌సీబీతో జరిగిన 241 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో రోహిత్ శర్మ 13 బంతుల్లో 19 పరుగులు చేసి మంచి టచ్‌లో కనిపించాడు. అయితే అకస్మాత్తుగా కండరాలు పట్టేయడంతో నొప్పిని భరించలేక రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. రోహిత్ అవుట్ కావడం ముంబై బ్యాటింగ్‌పై తీవ్ర ప్రభావం చూపింది, ఆ మ్యాచ్‌లో జట్టు 222 పరుగులకే పరిమితమై ఓటమి పాలైంది. మ్యాచ్ ముగిసిన వెంటనే రోహిత్‌కు స్కానింగ్ నిర్వహించగా, కండరాల్లో ఎలాంటి చీలిక లేదని వైద్యులు తేల్చారు. ఇది ముంబై మేనేజ్‌మెంట్‌కు పెద్ద ఊరట. గురువారం పంజాబ్ కింగ్స్‌తో జరగబోయే కీలక మ్యాచ్‌లో రోహిత్ బరిలోకి దిగుతాడా లేదా అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. గాయం తీవ్రత తక్కువగా ఉన్నప్పటికీ, రిస్క్ తీసుకోవాలా లేక ఒక మ్యాచ్ విశ్రాంతి ఇవ్వాలా అని మేనేజ్‌మెంట్ ఆలోచిస్తోంది. ఒకవేళ రోహిత్ పూర్తి స్థాయిలో ఫీల్డింగ్ చేయలేకపోతే, కనీసం బ్యాటింగ్‌లోనైనా ఇంపాక్ట్ ప్లేయర్ గా వాడుకోవాలని ముంబై భావిస్తోంది. ఇవాళ సాయంత్రం జరిగే ప్రాక్టీస్ సెషన్‌లో అతని ఫిట్‌నెస్‌ను పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటారు.

ముంబై ఇండియన్స్ పరిస్థితి ఈ సీజన్‌లో అగమ్యగోచరంగా ఉంది. ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచుల్లో కేవలం ఒకే ఒక్క విజయం సాధించింది. ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే ఇకపై ప్రతి మ్యాచ్ గెలవాల్సిందే. ఈ సమయంలో ఒక ఫ్రాంచైజీ తరఫున 6 వేల పరుగులు పూర్తి చేసిన ఏకైక బ్యాటర్‌గా రికార్డు సృష్టించిన రోహిత్ జట్టులో ఉండటం అత్యంత అవసరం. కేవలం బ్యాటింగ్‌లోనే కాకుండా జట్టు నైతిక స్థైర్యం పెంచడానికి కూడా రోహిత్ కీలక పాత్ర పోషించాల్సి ఉంది.మరోవైపు ముంబై బౌలింగ్ విభాగం ఘోరంగా విఫలమవుతోంది. జస్ప్రీత్ బుమ్రా, ట్రెంట్ బౌల్ట్ వంటి స్టార్ పేసర్లు ధారాళంగా పరుగులు ఇస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. బ్యాటింగ్ లో రోహిత్, సూర్యకుమార్ యాదవ్ వంటి వారు రాణిస్తున్నా, బౌలర్ల వైఫల్యం జట్టు కొంప ముంచుతోంది. పంజాబ్ తో మ్యాచ్ లోనైనా బౌలర్లు పుంజుకుని, రోహిత్ తన బ్యాట్ తో మ్యాజిక్ చేస్తేనే ముంబై గట్టెక్కుతుంది.



Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In